TIMES OF VARTHA (22-01-24)ff_times of varha main (13-2).qxd 1/22/2024 6:13 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | సోమవారం, 22 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 198 | పేజీలు 07 | వెల : 6/-


# బరాబర్ బొంద పెడతాం..

## బీఆర్ఎస్‌ను 14 ముక్కలు చేస్తాం : కోమటిరెడ్డి

బిఆర్ఎస్ అహంకారంతో పరిపాలన చేసి అధికారం కోల్పోంది

అహంకారంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే బరాబర్ వంద మీటర్ల లోతు బిఆర్ఎస్‌ను బొంద పెడతాం..

కేటిఆర్ నీలోని అహంకారాన్ని తగ్గించుకోకపోతే ఖబర్దార్..

ఆరడుగుల ఎత్తు ఎదిగిన హరీష్ రావుకు ధమాక్ పెరగక మాపై అర్థ రహిత విమర్శలు..

టిఆర్ఎస్ పార్టీ గెలుచుకున్న 39 ఎమ్మెల్యేలను 39 ముక్కలు చేయడం తమకు పెద్ద సమస్య కాదు..

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం తనకు రాజకీయంగా జన్మనిచ్చింది..

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం తనకు రాజకీయంగా పునర్ జన్మ నిచ్చింది

రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ప్రభుత్వం అహంకారంతో వ్యవహరిస్తూ పరి పాలించడంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధికారం కోల్పోయిందన్న విషయాన్ని ఇంకా గ్రహించని ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తమలోని అహం కారాన్ని తగ్గించుకోక పోతే తస్మాత్ ఖబడ్దార్, బాధ్యతా రాహిత్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 నెలలలో కోల్పోతుం దని 6 అడుగుల ఎదిగిన హరీష్ రావు ధమాక్ ఎదగక సంవత్సరంలోపు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోల్పోతుందని విమర్శించడం పట్ల రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిశితంగా విమర్శిం చారు. భవిష్యత్తులో మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి, మా పరిపాలన గురించి వీరిరువురు అర్థరహితంగా విమర్శిస్తే 100 మీటర్ల లోతు బొంద పెడతామని తీవ్రంగా హెచ్చరిం చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేటు కార్యాల యంలోని జిల్లా అధికారులతో సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో అధికారం కోసం అస్తమానం ఇతర ఇతర ఎమ్మెల్యేలను కొను గోలుచేయడం ఆ ప్రజాస్వామ్యమని , అదే తమ ప్రభుత్వం తలుచుకుంటే కేవలం 39 ఎమ్మెల్యేలు కలిగి ఉన్న బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారి 39 ఎమ్మెల్యేలను ముక్కలు ముక్కలు చేయడం తమకు పెద్ద సమస్య కాదని హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో 64 ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు వారు ప్రాతిరీథ్యం వహిస్తున్న నియోజకవర్గాల ప్రజలతో మమేకమై వారి అవసరమున్న అభ్యర్థి పనులు చేస్తూ కృషి చేస్తే వచ్చే ఎన్నికల నాటికి 100 ఎమ్మెల్యే స్థానాలను తెలుసుకోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ప్రజాసేవను కోరే నిజమైన రాజకీయ నాయకులకు అధికారం ముఖ్యం కాదని. ఈసారి ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధించిన ఆ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు వారి భవిష్యత్తును నిర్మింప చేసుకునేందుకు, నిరుపేద ప్రజల అవసరాల మేరకు మంచి అభివృద్ధి పనులు చేస్తూ అట్టి నియోజకవర్గ ప్రజల మనసుల దోచుకొని, వారి అవసరాల మేర ఆదుకుంటే, వచ్చే ఎన్నికల్లో వారి విజయం తథ్యమని అభిప్రాయపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను చాప పిల్లలు గొర్రెలు, బతుకమ్మ చీరలకు పరిమితం చేసి వారి భవిష్యత్తును భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. కెసిఆర్ భ్రష్టు పట్టించిన పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలో పెట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వివరించారు. అదేవిధంగా కెసిఆర్ పాలనలో భూముల అవకతవకలకు నాంది పలికికుతూ లోపబోయిష్టం కలిగిన ధరణిని పటిష్టంగా ఆధునీకరించడాని కమ్యూనిస్టు పార్టీ నాయకులతో పాటు ఇతర ప్రతిపక్ష కౌన్సిలర్లు అధికార పక్ష కౌన్సిలర్లతో విస్తృతస్థాయిలో సలహాలు సూచనలను తీసుకుపోనున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అయినా బి ఆర్ ఎస్ నాయకులను, ప్రజలు తిరస్కరించారని, ఇప్పటికి వారిలో గత 10 సంవత్సరాలుగా , తమ వైఫల్యాలను టిఆర్ఎస్ నాయకత్వం గుర్తించకుండా తమపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీ కి చెందిన 64 ఎమ్మెల్యేలను గెలిపించి దేశ రాజకీయ చరిత్ర లో గుర్తుంది పోయే విధంగా భారీ మెజార్టీతో 64 స్థానాలలో విజయం సిద్ధించాలని మిగతా 7లో..



# మూసీ పునరుద్ధరణతో హైదరాబాద్‌కు మహర్దశ

ప్రఖ్యాత నగరాలన్నీ నదుల చుట్టే విలసిల్లాయి

ప్రపంచ దృష్టిని ఆకర్షించే డిజైన్ల ఎంపికకు కసరత్తు

దుబారు కంపెనీలతో సీఎం రేవంత్ రెడ్డి సంప్రదింపులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మూసీ నది పునరుద్ధరణతో హైదరాబాద్ నగరానికి మహర్ధశ పట్టనుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. లండన్ పర్యటన ముగించుకుని దుబాయి చేరుకున్న సీఎం ప్రపంచ స్థాయి సిటీ ప్లానర్లు, డిజైనర్లు, మెగా మాస్టర్ ప్లాన్ డెవలపర్లు, ఆర్కిటెక్టలతో వరుసగా భేటీ అయ్యారు. మూసీ పొడవునా చేపట్టనున్న గ్రీన్ అర్బన్ పార్కులు, వాణిజ్య సముదా యాలు, నడక దారులు మొదలగు అభివృద్ధి పనులను వారికి వివరించారు. రివర్స్ ఫ్రంట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లు, నమూ నాలు, వాటికి అవసరమైన పెట్టుబడులపై వివిధ సంస్థలతో చర్చలు జరిపారు. "చారిత్రాత్మక నగరాలన్నీ నీటి వనరుల చుట్టే అభివృద్ధి చెందాయి. నదులు, సరస్సులు వాటికి సహజత్వాన్ని తెచ్చిపెట్టాయి. మూసీ పునరుద్ధరణతో హైదరాబాద్ సిటీ ప్రపంచంలోనే అద్భుతమైన నగరంగా మారుతుంది" అని సీం వారితో అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మూసీ ప్రాజెక్టుకు అద్భుతమైన డిజైన్లు, నమూనాలు రూపొందించాలని కోరారు. దేశంలోని ఇతర పట్టణాలు, రాష్ట్రాలతో తాము పోటీ పడటం లేదనీ, ప్రపంచంలోనే అత్యుత్తమమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నా మని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం 70 సంస్థలతో సంప్రదింపులు జరిపారు. అన్ని సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వా మ్యానికి ఆసక్తి ప్రదర్శించాయి. తదుపరి సంప్రదింపులకు త్వరలోనే రాష్ట్రానికి వచ్చేందుకు అంగీకరించాయి. ఈ చర్చల్లో సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, సీఎం స్పెషల్ సెక్రెటరీ బి.అజిత్ రెడ్డి, హెచ్‌ఎండీఏ అదనపు కార్యదర్శి అమ్రపాలి తదితరులు పాల్గొన్నారు.

### వాటర్ ఫ్రంట్ ప్రాజెక్టు సందర్శన..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధికారుల బృందంతో కలిసి దుబారు వాటర్ ఫ్రంట్ ప్రాజెక్టును సందర్శించారు. ఆదివారం మధ్యాహ్నం స్కై స్క్రాపర్ (ఆకాశ హర్మ్యం) పైకి వెళ్లి ఏరియల్ వ్యూలా కనిపించే వాటర్ ఫ్రంట్‌ను తిలకించారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్న ఈ ప్రాజెక్టు నిర్వహణ, నిర్మాణానికి పట్టిన సమయం, వ్యయం, తదితర విషయాలపై అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

3లో..

# రూ.41 కోట్ల హెరాయిన్ స్వాధీనం

శంషాబాద్ ఎయిర్ పోర్టులో డ్రగ్స్ కలకలం


హ్యాండ్‌బ్యాగ్‌తో చిక్కిన దక్షిణాఫ్రికా మహిళ



# కారు వెళ్లింది సర్వీసింగ్‌కే.. షెడ్డుకు కాదు..

ఇంకో ఏడెనిమిది స్థానాలు మనం గెలిచి ఉంటే రాష్ట్రంలో హంగ్ వచ్చేది

బీఆర్ఎస్‌ను ఫినిష్ చేసేందుకు సహకరిస్తానంటూ మోడీ రేవంత్‌కు చెప్పారు : మల్కాజ్‌గిరి పార్లమెంటు సన్నాహక సమావేశంలో కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తమ పార్టీ ఇంకో ఏడెనిమిది స్థానాలు అదనంగా గెలిచి ఉంటే రాష్ట్రంలో హంగ్ ఏర్పడేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. అతి తక్కువ ఓట్ల తేడాతో 14 సీట్లను కోల్పోయామని ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో మిగతా 7లో..

# నేడే భవ్య మందిరంలోకి బాల రాముడు

మధ్యాహ్నం 12.20 గం. నుంచి 1 వరకు ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం

రాముడు కొలువుదీరే వేళాయే.. సాకారమవుతున్న శతాబ్దాల కల

సర్వాంగ సుందరంగా సిద్ధమయిన అయోధ్య

రామ్‌లల్లా ఆలయ ప్రాణప్రతిష్ఠలో పాల్గొననున్న ప్రధాని నరేంద్ర మోడీ

7వేల వరకు ఆహ్వానితులు రాక.. భారీ భద్రతా ఏర్పాట్లు



**అయోధ్య:** శతాబ్దాల పోరాటం విజయవంతమై శ్రీరాముడి కోసం కన్న కలలు సాకారమయ్యే శు భ ఘడియలు సమీపిస్తున్నాయి. సోమవారం జరిగే బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీతో పాటుగా దేశం నలుమూలలనుంచి వచ్చిన సాధువులు, పండితులతో పాటుగా వివిధ రంగాలకు చెందిన వేలాది మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 12.20 నిమిషాలకు ప్రారంభమై ఒంటి గంట సమయంలో ముగుస్తుంది. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ దేశ విదేశాలనుంచి వచ్చిన 7,000 మందికి పైగా ప్రముఖులనుద్దేశించి ప్రసంగిస్తారు. బిజెపి పాలిత రాష్ట్రాలు, ఒడిశా రాష్ట్రప్రభుత్వం ఆ రోజు హాలిడే ప్రకటించడంతో లక్షలాది మంది టీవీ, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో మిగతా 6లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 22-01-2024



## అయోధ్య లో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

సోమవారం అయోధ్య లో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండు దగ్గర ప్రాంతంలో ఉన్న ఎన్ఎస్పి రామాలయం దగ్గర నుండి రామభక్తులు , విశ్వహిందూ పరిషత్ , వేంకటేశ్వర, కృష్ణ మరియు అన్ని భక్త బృందాల తో ఖమ్మం నగరం మొత్తం కూడా రామనామంతో మారుమోగుతూ భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు . ఈ బైక్ ర్యాలీ ఎన్ఎస్పి రామాలయం బస్టాండ్ , రాపర్తి నగర్ సెంటర్ , జండాల్ సెంటర్ , సాయిబాబా టెంపుల్ , ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ , మయూరి సెంటర్ , వినోద్ మహల్ , ఓల్డ్ క్లబ్ రోడ్ , రైల్వే స్టేషన్ , పాత మున్సిపాలిటీ ఆఫీస్ , జీవి మాల్ , ప్రభాస్ టాకీస్ సెంటర్ , విజయలక్ష్మి హాస్పిటల్ , గాంధీ పార్క్ , ముత్యాలమ్మ గుడి , అబ్దుల్ కలాం సెంటర్ , బోనకల్ క్రాస్ రోడ్ , చెరువు బజార్ , ఆంజనేయస్వామి , మమతా రోడ్ , ఇందిరానగర్ సెంటర్ , డిస్ట్రిక్ట్ కోర్ట్ , ఇల్లందు క్రాస్ రోడ్ , జల ఆంజనేయ స్వామి టెంపుల్ , జడ్పీ సెంటర్ , ఓల్డ్ ఎల్ఐసి ఆఫీస్ , రేవతి సెంటర్ , నరసింహస్వామి గుడి , సరిత క్లినిక్ సెంటర్ , గటయ్య సెంటర్ , ఏసీపీ ఆఫీస్ , ఎస్సార్ %ఃడ% బిజీఎన్ఆర్ కాలేజీ , ఇల్లెందు రోడ్ , ఎన్టీఆర్ సర్కిల్ , ఆర్టిఓ ఆఫీస్ , ఎన్ఎస్పి రామాలయం వరకు కొనసాగింది . ఈ కార్యక్రమంలో ఆత్మీయ హిందూ బంధువులు , యువకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ శోభాయాత్రను విజయవంతం చేశారు.

## స్తంభాద్రి లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం నగరంలోని స్తంభాద్రి లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మంత్రిని సాదరంగా ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. ప్రత్యేక పూజల్లో మంత్రి పొంగులేటి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

## బిఎల్ఓ లు ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో బిఎల్ఓ లు ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్, స్థానిక జిల్లా అటవీ అధికారి కార్యాలయంలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 20, 21 తేదీలలో నిర్వహించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమ ప్రక్రియను పరిశీలించారు. ఓటరు జాబితాలో చనిపోయిన ఓటర్లు, 100కు పైగా వయసున్న ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు, చిరునామా మారిన ఓటర్ల పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఉన్న అన్ని పేర్లను పరిశీలించాలన్నారు. ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలపై దృష్టి కేంద్రీకరించాలని, అలాగే ఓటరు జాబితాలో తొలగింపులపై సైతం దృష్టి సారించాలని అన్నారు. బిఎల్ఓ లకు ఎన్ని దరఖాస్తులు వచ్చినది, ఎన్ని పరిష్కరించినది అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓలు తమ పరిధిలోని అర్హత గల ప్రతిఒక్కరు ఓటు హక్కును పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, బిఎల్ఓ, తదితరులు ఉన్నారు.

## ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ లెనిన్ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కామ్రేడ్ లెనిన్ వర్ధంతి సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని తట్టి కోట్ కాలనీలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోధన్ డివిజన్ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ మానవజాతి వందల ఏళ్లుగా కలలు గంటున్న ఒక మనిషి మరొక మనిషిని,ఒక జాతి మరొక జాతిని పీడించ లేనటువంటి కార్మిక వర్గ సోషలిస్టు సామాజాన్ని ప్రపంచంలోనే మొట్ట మొదటిసారి స్థాపించిన వ్యక్తి కామ్రేడ్ లెనిన్ అని కొనియాడారు.కామ్రేడ్ లెనిన్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే ఆయనకు నిజమైన నివాళులర్పించినట్లని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు నాగమణి,పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, సుల్తాన్, సాయిలు, రాజు, అరుణ, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించాలి

### తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 100 పడకలకు అప్ గ్రేడ్

### పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షలో

### రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తు, పనుల పురోగతిని పర్యవేక్షించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24%ఇ%7 అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో అయిన డాక్టర్ ఉంటారని ప్రజల్లో నమ్మకం రావాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, మార్చి నెలాఖరులోగా అన్ని హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను పటిష్ట పరచాలన్నారు. మూతబడ్డ పాఠశాలల వివరాలు సమర్పించాలని, వారిని పునఃప్రారంభం చేయుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. సమ్మర్ లోనే పిల్లల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు తగ్గట్టు టాయిలెట్ల సౌకర్యం ఉండాలని తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం పై నివేదిక సమర్పించాలన్నారు. మండల విద్యాధి కారుల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ ఎం ఎస్ఏ ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ర్సింగ్ కళాశాల భవనం నాణ్యత ప్రమాణాలతో,అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలన్నారు.తిరుమలాయ పాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకల నుండి,100 పడకలకు అప్ గ్రేడ్ అయిందని, అందుకు అనుగుణంగా భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆపరేషన్ థియేటర్,కాంపౌండ్ వాల్ తదితర పనుల త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.కూసుమంచిలో ఆయుష్ భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. టెండర్ ప్రక్రియలో ఉన్న చెక్ డ్యామ్ పనుల వివరాలు సమర్పించాలన్నారు. పాలేరు కెనాల్ మెయిన్ అప్ స్ట్రీమ్,డౌన్ స్ట్రీమ్ లో ఉన్న భూములన్నీ డిమార్కు చేసి,ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. నాయకన్ గూడెం లో ఐబీ విశ్రాంతి గృహ నిర్మాణానికి టెండర్ రీకాల్ చేయాలన్నారు.ఎన్ఎస్పీ,ఎస్ఆర్ఎస్పి మంజూరు పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలన్నారు.పెద్దతాండ, ఏదులాపురం,గుడిమల్ల,చిన్నవెంకటగిరి గ్రామాల్లో పురోగతిలో ఉన్న, ఇంకనూ ప్రారంభం కాని పనుల వివరాలు సమర్పించాలన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళల ప్రయాణికులు పెరిగినట్లు, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణమై చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించాల్సిన భూమిలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు సమర్పించాలన్నారు. వరదకు అనుగుణంగా వెడల్పు ఉండాలన్నారు. లిఫ్ట్ ఇర్రిగేషన్లన్ని పనిచేయు స్థితిలోకి తేవాలన్నారు. గ్రామాల్లో వ్రేలాడే విద్యుత్ వైర్లు లేకుండా చేయాలన్నారు. గ్రామాలు అవసరానికి ఉన్న చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలన్నారు. హైటెన్షన్ తీగలు ఇండ్లపై నుండి ఉంటే షిఫ్టింగ్ కి చర్యలు తీసుకోవాలని అన్నారు. పశు వైద్యశాలల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు.పశువులకు టీకాలు,మందుల సరఫరా చేయాలన్నారు.గట్టు సింగారం, ముజ్జుగూడెం లలో శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. గొర్రెల అభివృద్ధి పథకం విషయమై త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్వంత భవనాలు మంజూరుకాని అంగన్వాడీ భవనాలు ఇజిఎస్ లో చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.మరమ్మత్తులు,కాంపౌండ్ వాల్, టాయిలెట్ల నిర్మాణం కావాల్సిన చోట ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పాలేరు నియోజకవర్గానికి మంజూరయిన మినీ స్టేడియం నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగు నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మద్దుల పల్లి మార్కెట్ నిర్మాణ పనులు జులై కల్లా పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంచే చేపట్టే పనుల్లో వేగం పెంచాలన్నారు. పనుల పురోగతిలో సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని మంత్రి అన్నారు.ప్రజలకు మంచి సేవలు అందించడానికి అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్,డి.మధుసూదన్ నాయక్,ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి,శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

టైమ్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లాప్రతినిధి



మద్దిరాల మండల కేంద్రంలో మోటార్ సైకిల్ మెకానిక్ వర్కర్ రవి. వయసు 20. వాటర్ సర్వీసింగ్ చేస్తుడగా విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే షాక్ కు గురయ్యాడని బంధువుల ఆరోపణ విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా హై వోల్టేజ్ రావడంతో యువకుడు షాకు గురై అక్కడికక్కడే మృతి. యువకుడు చందుపట్ల గ్రామ నివాసి మిగతా వివరాలు తెలియవలసి ఉంది..

## ఇరిగేషన్ మినిస్టర్ శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని

### హుజూర్నగర్ క్యాంప్ కార్యాలయంలో కలిసిన మందుల సామెల్

టైమ్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లాప్రతినిధి





తుంగతుర్తి నియోజకవర్గం శాలి గౌరారం మండలం లోని అక్కిన పల్లి గ్రామం నుండి పెరక కొండారం గ్రామం వరకు దాదాపు ఐదు గ్రామాలకు నీళ్ల అంది స్తున్న ఆసిఫ్ నగర్ కాలవ మర మ్మతుల కోసం అదనపు నిధులు కేటాయించాలని మరియు ల్యాండ్ ఎక్వేషన్ నిధులు విడుదల చేయగలరని కోరిన తుంగతుర్తి శాసన సభ్యులు శ్రీ మందుల సామేలు.

## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా పసుమర్తి శేషగిరిరావు ఏకగ్రీవ ఎన్నిక

### ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తా

### ఆర్యవైశ్యుల కోసం ప్రత్యేక సబ్ ప్లాన్ ప్రవేశపెట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ





చంద్రుగొండ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా పసుమర్తి శేషగిరిరావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ కార్యక్రమానికి భద్రాద్రి జిల్లా ఈసీ మెంబర్లు,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఈసీ మెంబర్లు,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను,పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు తగు నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం చంద్రుగొండ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. మండల అధ్యక్షుడిగా రెండవసారి పసుమర్తి శేషగిరిరావును సంఘం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే మండల ప్రధాన కార్యదర్శిగా కుదుమూరు జనార్దన్ రావు, కోశాధికారిగా దూపకుంట్ల రామారావు,ఉపాధ్యక్షులుగా లగడపాటి వెంకట రంగారావు, కమిటీ సభ్యులుగా కొండా సతీష్, మోటమర్రి కాంతారావు, కంచర్ల కృష్ణ ప్రసాద్, లగడపాటి నాగేశ్వరరావు, వనమా సత్యనారాయణ, ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఆర్యవైశ్యులను కూడా ప్రభుత్వ గుర్తించి ప్రత్యేక సబ్ ప్లాన్ తీసుకురావాలన్నారు. ఈ సబ్ ప్లాన్ ద్వారా నిరుపేదలైన ఆర్యవైశ్యులకు విద్య, వైద్యం,ఆరోగ్యం, పై సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతదేశంలో కార్మిక వర్గ రాజ్యస్థాపన కోసం కృషి చేయాలి



### సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి ఆకుల పాపయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతదేశంలో కార్మిన వర్గ రాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్క కమ్యూనిస్ట్ కార్యకర్త కృషి చేయాలని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలో నీలం రామచంద్రయ్య భవన్ లో సభ జరిగింది. ఈ సందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతూ రష్యాలో కార్మిక వర్గం రాజ్యాధి కారం,విప్లవం విజయవంతం కావడానికి కామ్రేడ్ లెనిన్ కృషి చేశాడని,పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా తిరుగుబాటులు రావాలని,దోపిడీ, పీడన నశించే వరకు శ్రమజీవులకు విప్లవం సాధించాల్సిన అవసరం ఉందని,సామ్రాజ్యవాద గుత్తపెట్టుబడి అంతర్జాతీయ ద్రవ్యపెట్టుబడి రూపం సంతరించుకుని ప్రపంచ ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న నేటి తరుణంలో లెనిన్ను అధ్యయనం చేయడం,లెనిన్ను ఆకలింపు చేసుకోవడం,లెనిన్ ను ఆవాహన చేసుకోవడం విప్లవ శక్తులకు తక్షణ అవసరం ఉందన్నారు. భారతదేశంలో ఫాసిజం పెరిపోయిందని,కేంద్ర ప్రభుత్వం కార్మిక,రైతు,విద్యార్థి వ్యతిరేక విధానాలను తీసుకు వస్తున్నారని వాటిని వ్యతిరేకించాలని, దేశంలో కార్మిక రాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు వేల్పూర్ భూమయ్య, నీలం సాయిబాబా, పరుచూరి శ్రీధర్, దేశెట్టి సాయిరెడ్డి, శివకుమార్, మురళి, సత్యం, రమేష్, జన్నారపు రాజేశ్వర్, రాజు, కృష్ణ, పోశెట్టి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
22-01-2024
3

# సంఘ ప్రతిష్టతకు సమిష్టిగా కృషి చేయాలి



రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఏనుగుల సత్యనారాయణ పటేల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పటిష్టతకు సభ్యులంతా సమిష్టి కృషి చేయాలని రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఏనుగుల సత్యనారాయణ పటేల్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశము, రాష్ట్ర కార్యవర్గ సమావేశం, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక పట్టణ మున్నూరు కాపు కళ్యాణమండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఏనుగుల సత్యనారాయణ పటేల్, ధర్మపురి సురేందర్, రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ బాల శ్రీనివాస్ పటేల్ హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 300 మంది సభ్యులు సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర కార్యవర్గానికి వివిధ జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఏనుగుల సత్యనారాయణ మాట్లాడుతూ.. సంఘ పటిష్టతకు అందరు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్రంలో అత్యధిక సంఖ్య ఉన్న కులం మనదన్నారు. సభ్యులందరినీ సంఘటిత పరుచుకొని సంక్షేమ కార్యక్రమాలతో ప్రగతి బాట నడిపించేందుకు అందరూ ముందుకు రావాలన్నారు. జిల్లాలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని మొదటిసారిగా నిర్వహించినందుకు అభినందనీయమన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ధర్మపురి సురేందర్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని జిల్లా చరిత్రకు మున్నూరు కాపులు సారథ్యం వహించి ప్రతిష్టను ఇనుమడింప చేశారని అన్నారు. అత్యధిక మున్నూరు కాపు కళ్యాణ మండపాలు నిజాంబాద్ లోనే ఉండటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఇది మున్నూరు కాపుల ఐక్యతకు నిదర్శనమని, మన పెద్దలు చూపిన బాటలో నడుస్తూ మరింత పటిష్టపరుచుకొని అందరం కలిసికట్టుగా ఉండాలని అన్నారు. గౌరవ అతిథి బాల శ్రీనివాస్ పటేల్ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ఉద్యోగుల సంఘానికి పునాది ఏర్పడ్డప్పటికీ ఆదిలోనే హంసపాదు అన్నట్టు నిలిచిపోయిందన్నారు. దీనికి గత మూడు సంవత్సరాల క్రితం మళ్లీ ఒక తాటి మీదికి తీసుకువచ్చి పెద్దలందరిని కలుపుకొని ఇప్పుడు ప్రస్తుతం 33 జిల్లాల్లో ప్రతిష్టాత్మకంగా నిలిచిన ఐక్యత సంఘం తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత సంక్షేమ సంఘం అన్నారు. సంఘానికి సభ్యత్వం దాదాపు 55,000 మంది ఉన్నారన్నారు. ఇవన్నీ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నామన్నారు. ప్రతి జిల్లాలో సభ్యత్వ నమోదుకు కొనసాగించి రాష్ట్రంలోని అతిపెద్ద సంఘంగా నిలుపుతామన్నారు. జిల్లా అధ్యక్షుడు తోటరాజశేఖర్ మాట్లాడుతూ అనతి కాలంలోనే ఈ సంఘాన్ని ఒక తాటిపైకి తీసుకువచ్చి జిల్లాలో సభ్యులను ఒకే మాట పైన నడిపిస్తూ సారథ్యం వహించడం జరిగిందని, దీనికి రాష్ట్ర సంఘం తమను సహకారాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో డివిజన్ స్థాయిలో కమిటీలు త్వరలోనే ఉన్నామని, సంక్షేమ కార్యక్రమాల్లో బీద విద్యార్థులకు చేయూతనిచ్చి పెళ్లి పందిరిని ప్రారంభించి అందరికీ ఫలాలు అందే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రవీందర్ జిల్లా నివేదికను సమర్పించారు. అందరూ సభ్యత్వం తీసుకొని సంఘాన్ని ప్రతిష్టపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసం శ్రీనివాస్ పటేల్, సంయుక్త కార్యదర్శి ఆర్మూర్ శ్రావణ్ కుమార్ పటేల్, జిల్లా గౌరవ అధ్యక్షుడు బీ. ఆంజనేయులు పటేల్, ముఖ్య సలహాదారుడు ఆకుల ప్రసాద్ పటేల్, సహా అధ్యక్షులు జిలకర కిషన్ పటేల్, పెద్దల నాగరాజు పటేల్, సలహాదారులు నేటి కుంట శేఖర్ పటేల్, చిట్టి నారాయణ రెడ్డి, అబ్బాయి లింబాద్రి, ఉపాధ్యక్షుడు హరిచరణ్ పటేల్, రేంజర్ల నరేష్ పటేల్, నిర్వాణ కార్యదర్శి వాసు పటేల్, సంయుక్త కార్యదర్శి శిర్ప రాజు పటేల్, అర్జున్ శేఖర్ పటేల్, కార్యదర్శులు ఆకుల పుష్పకుమారి పటేల్ , స్వర్ణలత పటేల్, స్వప్న పటేల్, రచన పటేల్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిరిపలింగ పటేల్ ఆలపించిన గానం అందరినీ అలరించింది.

## ఘనంగా హాస్టల్ పేరెంట్స్ డే వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో హాస్టల్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మోటివేషనల్ స్పీకర్ పోకల సుబ్బారెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి ఎన్.గంగా ప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. శ్రీ విజయసాయి ఉన్నత పాఠశాల విద్యా సంస్థ క్రమ శిక్షణకు మారుపేరని కొనియాడారు. అమెరికాలోను భారతదేశంలోనూ కంపెనీలు నెలకొల్పి ఎంతో మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగానని అన్నారు. విద్యార్థి దశలో వున్నప్పుడు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, ఎక్కువ సమయం టీవీలు చూడొద్దని, మాటి మాటికీ సెల్ ఫోన్లు వాడడం మంచిది కాదని, చెడు అలవాట్లను వదిలిపెట్టాలని విద్యార్థులకు వారు సూచించారు. జీవితంలో తల్లిదండ్రులను వదలకుండా, వెన్నుతడుతూ ప్రోత్సాహించే గురువులను మర్చిపోవద్దని తెలిపారు. తల్లిదండ్రులను మించిన దైవం మరొకటి లేదని, గురువు నేర్పిన జ్ఞానం జీవితంలో ఉన్నత స్థానంలో నిలబడుతుందని అన్నారు. తమ నిజజీవితంలో జరిగిన అనేక సంఘటనలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థుల అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యలకు పాఠశాల యాజమాన్యం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.కృష్ణమోహన్, మేనేజర్ అయ్యర్ చక్రవర్తి, పాఠశాల హాస్టల్ విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు...

## వాహన చోదకులు తగు జాగ్రత్తలు పాటించాలి

### ఏఎంవిఐ శ్రీనివాస్..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వాహన చోదకులు తగు జాగ్రత్తలు పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం బోధన్ నియోజక వర్గం సాలూర మండల కేంద్రంలోని తెలంగాణ సరి హద్దులో గల అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ వద్ద అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వ హించారు. మాసోత్సవాలలో భాగంగా నాలుగు చక్రాల వాహన చోదకులు సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని,ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధారణ గురించి, అదేవిధంగా రోడ్డు భద్రతపై వాహన దారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ హరికృష్ణ కార్యాలయ సిబ్బంది, వాహనదారులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఇల్లు అయోధ్యగా భావించాలి..

### 41 రోజులపాటు హనుమాన్ చాలీసా పారాయణం....




టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద.

అయోధ్యని అందరం పోలేము కాబట్టి ప్రతి ఇంటిని అయోధ్య లాగా భావించి అందరిలో రామ నామాన్ని జాగ్రత్త చేయాలని సంకల్పంతో అందరి ఇండ్లలో హనుమాన్ చాలీసా రామ రక్షా శ్రీరామ జయ రామ జయజయ రామ జపం చేద్దామని సంకల్పంతో 41 రోజుల పాటు బిచ్కుంద మండల కేంద్రంలో 41 మంది మహిళలు ఈ కార్యక్రమాన్ని పూనుకున్నారు. ప్రతి ఇంటిలో సాయంత్రము నాలుగు నుండి ఐదు వరకు కార్యక్రమం నిర్వహిస్తామని మహిళలు తెలిపారు. గొప్ప అనుభూతిని ఆనందాన్ని కలుగుతున్నది అని, ఉడుతా భక్తితో మా శక్తి కోలది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాతి, చంద్రకళ, విజయ, సీమ షట్కర్, మీనా,స్వరూపాకులకర్ణి, సులోచన, సుక్మిణి భాయ్ ,వినీత, సీమ నాలం, గంగామణి,సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## రూ.41 కోట్ల హెరాయిన్ స్వాధీనం

### శంషాబాద్ ఎయిర్ పోర్టులో డ్రగ్స్ కలకలం

### హ్యాండ్‌బ్యాగ్‌తో చిక్కిన దక్షిణాఫ్రికా మహిళ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో డ్రగ్స్ కలకలం రేపాయి. రూ. 41.4 కోట్ల విలువ చేసే 5.92 కిలోల హెరాయిన్‌ను అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. జాంబియా నుండి వచ్చిన ఓ మహిళ ప్రయాణికురాలిపై అనుమానం రావడంతో అధికారులు తనిఖీలు చేశారు. ఈ క్రమంలో హ్యాండ్‌బ్యాగ్‌లో మహిళ డ్రగ్స్ తీసుకువచ్చినట్లు గుర్తించి ఆమె నుండి రూ.41 కోట్ల విలు చేసే 5.92 కిలోల హెరాయిన్ సీజ్ చేశారు. డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న మహిళ దక్షిణాఫ్రికాకు చెందిన ఆమెగా అధికారులు గుర్తించారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు డ్రగ్స్ స్మగ్లింగ్‌కు అడ్డాగా మారింది. ఎయిర్‌పోర్టులో ఎంత కట్టుదిట్టమైన భద్రత ఉన్నా కొందరు దుండగులు డ్రగ్స్‌ను తరలించాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. విదేశాల నుంచి భారీగా హెరాయిన్‌ను తీసుకొస్తూ పట్టుబడుతున్నారు. తరచూ ఈ ఘటనలు జరుగుతున్నా ఈ సారి మాత్రం ఓ మహిళ భారీ షాక్‌కు గురి చేసింది. విదేశాల నుంచి వస్తూ 5.92 కిలోల హెరాయిన్‌ను తరలించే ప్రయత్నం చేస్తూ భద్రతా సిబ్బందికి చిక్కింది. ప్రస్తుతం ఆమెను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని అధికారులు వెల్లడించారు. పట్టుబడ్డ డ్రగ్స్‌ను సీజ్ చేశామన్నారు. మరోవైపు ఈ డ్రగ్స్ ఎక్కడి నుంచి తెస్తున్నారు.. ఎవరికి ఇస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎవరెవరితో పరిచయాలు ఉన్నాయనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం, సరఫరా జరిగితే సహించేది లేదని రేవంత్ సర్కార్ పేర్కొంటూనే వాటిపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో డ్రగ్స్ వినియోగం, సరఫరాపై పోలీసులు నిఘా పెంచారు. ఎప్పటికప్పుడు వివిధ మార్గాల ద్వారా రాష్ట్రానికి తరలిస్తున్న ముఠాల గుట్టును రట్టు చేస్తున్నారు. దీంతో డ్రగ్స్ స్మగ్లర్లు శంషాబాద్ ఎయిర్‌పోర్టును వేదికగా చేసుకుని విమానాల ద్వారా డ్రగ్స్ తరలిస్తుండటం గమనార్హం. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో హెరాయిన్ డ్రగ్స్‌తో ఓ మహిళ పోలీసులకు పట్టు బడటం ఎయిర్‌పోర్టు అధికార వర్గాల్లో సంచలనం రేపింది. గతంలో బంగారం స్మగ్లింగ్ మాదిరే నేడు డ్రగ్స్ స్మగ్లింగ్‌కు స్మగ్లర్లు తెగబడు తున్నారు. డ్రగ్స్ వినియోగం, సరఫరా నేరమని తెలిసినప్పటికీ భారీ మొత్తంలో డ్రగ్స్ విమానాల ద్వారా నగరానికి చేర్చే విధానం పలువురిని ఆశ్చర్యచకితులని చేస్తోంది. గతంలో ఇలాంటి ఘటనలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టు వేదికైన తరుణంలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుని నివారణ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం డ్రగ్స్‌పై రాష్ట్రం కఠినంగా వ్యవహరిస్తున్న క్రమంలో విమానాల ద్వారా డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడే స్మగ్లర్ల సంఖ్య పెరిగిపోతుండటం గమనార్హం. అందునా మహిళలు సైతం డ్రగ్స్ స్మగ్లింగ్‌లో భాగస్వాములు కావడం గమనార్హం. దీంతో ఎయిర్‌పోర్టులో నిఘాను మరింతగా పెంచి డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టే విధంగా అధికారులు చర్యలకు ఉపక్రమించారు. అంతేకాదు పట్టుబడిన నిందితుల నుంచి సమాచారం సేకరించి తద్వారా డ్రగ్స్ స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేయాలని అధికారులు కృతనిశ్చయంతో ఉన్నారు.

## బడా కాంట్రాక్టర్లతో చిద్రమవుతున్న జీవితాలు

### లారీ టిప్పర్స్, ఓనర్స్ అసోసియేషన్ నాయకులు



టైమ్స్ అఫ్ వార్త,మందమర్రి:-

సింగరేణిలో బొగ్గు రవాణా చేసేందుకు లారీ టిప్పర్ ల టెండర్లను అతి తక్కువ ధరకు దాఖలు చేస్తుండడంతో సామాన్య లారీ టిప్పర్స్ యజమానుల జీవితాలు చిద్రమవు తున్నాయని లారీ టిప్పర్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ఆరోపించారు. ఆదివారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి స్థానికులమైన తాము ఉన్నత చదువులు చదువుకొని, నిరుద్యోగ సమస్యతో, పాలక ప్రభుత్వాలపై ఆధారపడకుండా, స్వశక్తితో లారీ టిప్పర్ లతో స్వయం ఉపాధి పొందు తున్నామని, ఫైనాన్సులో లారీ టిప్పర్లను కొనుక్కొని, తమ కుటుంబాన్ని పోషించుకుంటు న్నామని తెలిపారు. బడా కాంట్రాక్టర్లు తక్కువ ధరలకు టెండర్లు దాఖలు చేస్తున్నారని, అటువంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్థానిక లారీ టిప్పర్ యజమానులు కలిసి సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, తక్కువ ధరలకు టెండర్లు దాఖాలు చేయవద్దని బడా కాంట్రాక్టర్లను, లారీల ఓనర్లను కోరడం జరిగిందన్నారు. గత టెండర్ లోనే తక్కువ ధరకు టెండర్ దాఖలు చేయగా, ప్రస్తుతం దానికన్నా తక్కువ ధరకు హరిబాబు అనే కాంట్రాక్టర్ టెండర్ దాఖలు చేయడం జరిగిందని, గత టెండర్ లోనే తక్కువ రేటుకు టెండర్ వేయడంతో లారీ టిప్పర్ ల ఫైనాన్స్ కట్టలేక, డ్రైవర్లకు, క్లీనర్లకు వేతనాలు చెల్లించలేక, కుటుంబానికి పోషించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. అంతకన్నా తక్కువ ధరకు టెండర్ దాఖలు చేయడంలో అట్టి టెండర్లలో లారీ టిప్పర్ లు నడపలేని పరిస్థితిలో తాము ఉన్నామని తెలిపారు. ఇటువంటి ఆర్థిక ఇబ్బందులను భరించలేక చాలామంది లారీ టిప్పర్ యజమానులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు,ప్రజాప్రతినిధులు,అన్ని రాజకీయ పార్టీలు కలగజేసుకొని, తమకు సహకారం అందిస్తూ,న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు బంక రాజేంద్రప్రసాద్,గందె రాజన్న, జనార్ధన్, సూర్యనారాయణ,ఎం రవి,మాసు లక్ష్మణ్,మొగిలి సదానందం,జె అశోక్, ఇర్ఫాన్,తోట శేఖర్,సట్ల శ్రావణ్ కుమార్,సెగ్యం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంగమం సంక్రాంతి సమ్మేళనంలో పాల్గొన్న శంకర్‌పల్లి బీజేపీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



తెలుగు సంగమం సంక్రాంతి సమ్మేళనం 2024 ఉత్సవాలు నగరంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలు తెలుగు సంగమం అధ్యక్షుడు, మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జి, బిజెపి సీనియర్ నాయకులు మురళీధర్ రావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామానుజ చిన్న జీయర్ స్వామి, హర్యానా, మిజోరాం రాష్ట్ర గవర్నర్లు బండారు దత్తాత్రేయ, హరిబాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, నాయకులు జనార్ధన్ రెడ్డి, బండారు విజయలక్ష్మి, రాణి రుద్రమ రెడ్డి, సినీ నటి మాధవి లత, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, శంకర్‌పల్లి నాయకులు సురేష్ యాదవ్, రవిచంద్ర, నితిన్ పాల్గొన్నారు.

## ముంబై మారథాన్ లో జిల్లా వాసుల ప్రతిభ

### 42.195 కిలోమీటర్ల మారథాన్ పరుగు పూర్తి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లాకు చెందిన పలువురు అథ్లెట్లు 42.195 కిలోమీటర్ల మారథాన్ పరుగును పూర్తి చేసి అద్భుత ప్రతిభను చాటారు. ముంబైలో జరిగిన టాటా ముంబై మారథాన్ లో భాగంగా జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ డాక్టర్ శ్రీను నాయక్, డాక్టర్ రాఘవేంద్ర తో పాటు మహేష్, రజనీష్, పార్థసారథి ఉన్నారు. నిరంతర సాధనతో లక్ష్య సాధన దిశగా ముందుకెళ్తున్న వీరు ఈతరం యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు అనడంలో సందేహం లేదు. ఇందులో ప్రాతినిధ్యం వహించిన వీరంతా 50 ఏళ్ల పైబడిన వారు కావడం గమనార్హం. నడి వయస్కు నుంచి వృద్ధుల వరకు ఇతర దూర ప్రాంతాలలో వెళ్లి అందులో ప్రాతినిధ్యం వహించి ప్రతిభను చాటడం విశేషం. వారికున్న ఆసక్తి, ఉత్సాహానికి పలువురు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## ప్రపంచ మానవాళి విముక్తి ప్రదాత లెనిన్

### శత వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రపంచ మానవాళి విముక్తికై కృషిచేసి ప్రపంచంలోనే తొలి సోషలిస్టు రాజ్యాన్ని సాధించిన మహా నాయకుడు విముక్తి ప్రదాత లెనిన్ అని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఖమ్మం సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన "లెనినిజం సమకాలీన ప్రపంచం" అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ వేల సంవత్సరాల నుండి కొనసాగిన దోపిడీని తుదముట్టించి సమ సమాజాన్ని నిర్మించారని ఆయన కొనియాడారు. మార్క్స్ శాస్త్రీయ సిద్ధాంతాన్ని ఆచరణలోకి ఆయన తీసుకువచ్చారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, సంపద ప్రజలందరికీ సమానంగా అందాలని లెనిన్ ఆకాంక్షించారని అన్నారు.లెనిన్ భారత స్వాతంత్ర్యోద్యమాన్ని కూడా బలపరిచారని తెలిపారు. బ్రిటిష్ వలస పాలన అంతం కావాలని,అందుకోసం పోరాడుతున్న భారత ప్రజలకు లెనిన్ సంఘీభావం తెలిపారని అన్నారు. ప్రపంచ శ్రామిక ప్రజలందరికీ సకల సౌకర్యాలు అందాలని, అది సోషలిస్టు వ్యవస్థలోనే సాధ్యమని లెనిన్ భావించారు. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు.ఈ సభలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, సీనియర్ రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రం, జిల్లా కమిటి సభ్యులు బండారు రమేష్, ప్రముఖ విద్యావేత్త ఐ.వి.రమణారావు, డా|| చీకటి భారవి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
22-01-2024



# కామ్రేడ్ లెనిన్ కు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా విప్లవ నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, రష్యా విప్లవ నిర్మాత కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో కామ్రేడ్ లెనిన్ చిత్ర పటానికి పూల మాలలతో విప్లవ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ నాయకుడు, కార్యకర్త, ఆర్గనైజర్, ఉపాధ్యాయుడు, ఉపన్యాసకుడు, నిర్మాణశిల్పి, సిద్ధాంతవేత్త, వ్యూహకర్త, ఎత్తుగడల రూపకర్త, అన్నింటి కన్నా మహోన్నత మానవుడు అని కొనియాడారు. ప్రస్తుతం మనదేశంలో మతోన్మాదం, సామ్రాజ్యవాదం పెనవేసుకొని దోపిడీ, పీడనా కొనసాగి స్తున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజల్ని మతం మత్తులో ముంచి ప్రభుత్వ సంస్థలను, ఆస్తులను కార్పోరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యవస్థ మున్నెన్నడూ లేనంత తీవ్ర సంక్షోభంలో వున్నదన్నారు. లెనిన్ ఆచరణలో నిరూపించిన విప్లవాచరణ, విప్లవ నిర్మాణం అవసరమన్నారు. ముఖ్యంగా నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్ట వైఖరిని చేపట్టడం అవసరమన్నారు. సామ్రాజ్యవాదం, మతోన్మాదాలకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యవంతం చేయడమే కామ్రేడ్ లెనిన్ కి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న, సహాయ కార్యదర్శి సిహెచ్ సాయగౌడ్, పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఆల్గోట్ రవీందర్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు వి. గోదావరి, కే. సంధ్యారాణి, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు డి. కిషన్, బి. మురళి, టి.విటల్, బి.లింగం, డి.కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, వివిధ ప్రజా సంఘాల నాయకులు నర్సక్క, తారాచంద్, రమేష్, మహిపాల్, మహేష్, అరవింద్, నర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఎల్ఐసి నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వాణి శ్రీకాంత్ రాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్,జాజిరెడ్డిగూడెం మండల ఆరాధ్య ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్,మండల యూత్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్,తాడోజు ఆచారి మండల మీడియా ఇన్చార్జి రెంటాల కరుణ కుమార్,నర్సింగ కృష్ణమూర్తి,దాసరి సోమయ్య, బింగి కృష్ణమూర్తి,అభిలాష్, బండారి గిరిబాబు,తాటిపాముల జలంధర్,పాక వీరేష్ యాదవ్, కుంభం సురేష్,మాదగాని శ్రీనివాస్,నిమ్మల నిరంజన్, జేరిపోతుల రాంప్రసాద్,కోటమర్తి వెంకన్న,దేవరకొండ సందీప్,రింగు శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం

## అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తరచూ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని, జర్నలిస్టులకు క్రీడలు ఎంతో అవసరమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్య నారాయణ గుప్తా అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో గంగా వర్సెస్ హరిద్ర జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విధి నిర్వహణలో నిత్యం మానసిక ఒత్తిడికి గురయ్యే జర్నలిస్టులకు క్రీడలు ఎంతో ఉపశమనం కలిగిస్తాయన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న. ఈ క్రీడా పోటీల నిర్వాహకులను అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సా హపరిచారు. ప్రతి ఏటా రెండు సార్లు స్పోర్ట్స్ మీట్స్ నిర్వహించడం అభినందనీయమన్నారు. మానసికంగా ఒత్తిడిని అధిగ మించేందుకు శారీరక శ్రమ దృఢత్వం అవసరమన్నారు. క్రీడలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని చెప్పారు. తరచూ వివిధ క్రీడల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టులు క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఇందులో భాగంగా గంగా, హరిద్ర జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఇరు జట్టు సభ్యుల క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ,శేఖరంలతో పాటు క్రికెట్ పోటీల నిర్వాహకులు గోవిందరాజు, మైపాల్, సీనియర్ జర్నలిస్టులు జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నేత కట్ట మహేష్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

పక్కింటి వాడు కష్టాల్లో ఉంటే నాకెందుకులే అంటూ పక్కకు తప్పుకునే నేటి రోజుల్లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు నేనున్నానంటూ ఆర్థికంగా భరోసా కల్పించారు అంగడి కుర్మపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నేత కట్ట మహేష్. ఈనెల 14న రాత్రి మాల్ గ్రామం సమీపంలో కారు అదుపుతప్పి బోల్తా పడిన రోడ్డు ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దార్ల. అరవింద్, పోలోజు. రఘు ఘటనా స్థలంలోని మృతి చెందడం జరిగింది. ఈ క్రమంలో తీవ్ర విషాదంలో మునిగి ఉన్న బాధిత కుటుంబాలను ఆర్థికంగా తన వంతుగా ఆదుకునేందుకు అంగడి కుర్మపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నేత కట్ట మహేష్ ముందుకు వచ్చారు. ఆదివారం పుత్రశోకంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి దార్ల. అరవింద్,పోలోజు రఘు చిత్రపటాలకు పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి నేనున్నానంటూ కొండంత ధైర్యం వారికి అందించారు. ఈ సందర్భంగా ఇరుకు కుటుంబ సభ్యులకు తన వంతుగా చెరో ఐదు వేల రూపాయల చొప్పున పదివేల రూపాయలు వారికి అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కట్ట మహేష్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ వేళ ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. చనిపోయిన యువకులను తిరిగి తీసుకు రాలేకపోయినా తన వంతు ఉడతా భక్తిగా వారికి ఆర్థిక సాయం అందించడం సంతృప్తిగా ఉందన్నారు. భవిష్యత్తులో వారి రెండు కుటుంబాలకు అండదండగా ఉంటానంటూ భరోసా కల్పించారు. కట్ట మహేష్ బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేయడం పట్ల అంగడి కుర్మ పల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టాల్లో ఉన్న తోటి మనిషిని ఆదుకోవాలని ఆలోచన రావడం గొప్ప విషయమన్నారు. కట్ట నారయ్య, చెవిటి మహేష్,కొడారి. మహేష్, కోడారి లింగం,కట్ట శ్రీకాంత్,చెవిటి అమర్, ఎర్ర. బిక్కయ్య, శ్రీను, అంజి, సాలయ్య,నగేష్, ముత్యాలు,వెంకటయ్య, పర్వతాలు కాంగ్రెస్ పార్టీ అంగడి కుర్మపల్లి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




# చంద్రుగొండ పట్టణ ఆర్యవైశ్య కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

చంద్రుగొండ పట్టణ ఆర్యవైశ్య కమిటీ ఆదివారం ఎన్నుకోవటం జరిగింది. చంద్రుగొండ గ్రామ అధ్యక్షుడిగా సంకా శంకర్, ఉపాధ్యక్షుడిగా కుక్కడపు వెంకటేశ్వర రావు కోశాధికారిగా పద్మనాభుని కృష్ణ రావు ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్య వైశ్య సోదరులు పాల్గోన్నారు.

# శ్రీరామ కృష్ణ విద్యానికేతన్ ఆధ్యాత్మిక శోభయాత్రలో పాల్గొన్న

## ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అయోధ్య రామమందిర విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా శ్రీ రామకృష్ణ విద్యానికేతన్ హై స్కూల్ వారు ఆధ్యాత్మిక, ధార్మిక శోభయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ రాముని జీవితం సమస్త మానవాళికి ఆదర్శం అని, చిన్నప్పటినుంచే పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలని, విద్యతో పాటు రామాయణం, మహాభారతం, వంటి సారాంశాలను పిల్లలకు బోధించాలని, పిల్లలో ఆధ్యాత్మిక, దైవ భావన పెంపొందే విధంగా మంచి లక్షణాలు అలవాటు చేయాలని ఆయన ఆకాంక్షించారు. రాముని, సీత, లక్ష్మణుని, హనుమంతు వేశాధారణలో ఉన్న చిన్నారులను అభినందిస్తూ వారితో సరదాగా ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శశిరేఖ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మధుసూదన్, బిజెపి జిల్లా ఉప అధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కార్పొరేటర్ ఇల్లేందుల మమతా ప్రభాకర్, పార్శి రాజు, మఠం పవన్, హరీష్ రెడ్డి, భాస్కర్, సాయి కృష్ణ, స్కూల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ హరికృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ హరికృష్ణ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆదేశానుసారం నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాసిన్ తరాడియ ఆధ్వర్యంలో జిల్లా సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా హ్యాండ్ బాల్ క్రీడారంగా అభివృద్ధితోపాటు ఈ సంవత్సరం నిర్వహించవలసిన వివిధ క్రీడా పోటీలకు సంబంధించి చర్చించారు. హ్యాండ్ బాల్ క్రీడలో ఎంతమంది క్రీడాకారులు ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారని వారిని మరింత ప్రోత్సహించడంతోపాటు రానున్న తరానికి హ్యాండ్ బాల్ క్రీడలో ప్రావీణ్యులుగా తీర్చిదిద్దే ప్రణాళికను రూపొందించనున్నట్లు కార్యదర్శి యాసీన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ యాసిన్ తరాడియా, కోశాధికారిగా ఎం. శ్రీనివాస్ తోపాటు మిగతా సభ్యులు నూతన కార్యవర్గంలో ఎన్నికయ్యారు. రాష్ట్ర సంఘం నుంచి డాక్టర్ మొహమ్మద్ జియావుద్దీన్, విష్ణువర్ధన్, ఒలంపిక్ సంఘం నుంచి నరసయ్య పరిశీలకులుగా వ్యవహరించారు. బాక్సింగ్ అసోసియేషన్ నుంచి ఇంటర్నేషనల్ బాక్సర్ మహమ్మద్ ఎతేషాముద్దీన్ పాల్గొన్నారు.

# గృహప్రవేశం శుభాకార్యం కు హాజరైన సర్పంచ్ సరళ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ నెర్రె నర్సింలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త మన్నె భాగయ్య అంజవ్వ నూతనంగా నిర్మించిన గృహప్రవేశం కుబోర్లం సర్పంచ్ సరళ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ నర్సింలు హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు , ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ ఏఎంసీ చైర్మన్ నేర్రే నర్సింలు,ఆత్మ కమిటీ డైరెక్టర్ మన్నె చిన్న సాయిలు, బోర్లం వార్డ్ సభ్యుడు మన్నె నాగభూషణం, బి ఆర్ ఎస్ నాయకులు డాక్టర్ సాయిలు, ఐకేపీ సాయిలు, సోషల్ మీడియా ఉపాధ్యక్షులు జోగోళ్ళ మోహన్., మన్నె బస్వాయ్య, తదితరులు, పాల్గొన్నారు.

# మాదిగ జాతి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు

## ఆది జాంబవంతుల కమిటీ నాయకులు



టైమ్స్ అఫ్ వార్త,మందమర్రి:-

మాదిగ జాతి అభివృద్ధి లక్ష్యంగా ఆది జాంబవంతుల కమిటీ ముందుకు సాగుతుందని కమిటీ నూతన అధ్యక్షుడు వాసాల శంకర్,ప్రధాన కార్యదర్శి బీదునూరి శంకర్లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో సమావేశం నిర్వహించి, కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతికి సంబంధించి ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి మాదిగ కుల బాంధవులు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకువెళ్తామని, అదే విధంగా పట్టణంలో తోళ్ల పరిశ్రమ ప్రారంభించి, దానికి సంబంధించి వృత్తి శిక్షణ పూర్తి చేసిన వారికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు. త్వరలోనే మండల వ్యాప్తంగా జాతి ఐక్యత కోసం ఆది జాంబవంతుల కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా తుంగపిండి శంకర్,అధ్యక్షుడిగా వాసాల శంకర్,ప్రధాన కార్యదర్శిగా బీదునూరి శంకర్,కోశాధికారిగా కల్వల లచ్చన్న,ప్రచార కార్యదర్శిగా దాసరి రాజనర్సు,యువజన కమిటీ సభ్యులుగా కర్రావుల వినయ్,నందిపాటి రాజ్ కుమార్, కరుణాకర్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తుంగపిండి శ్రీనివాస్,ఈర్ల సర్జన్, నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్పల్లి మున్సిపల్‌లో గణేష్ నగర్ యువకుడు ప్రవీణ్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్





టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్ పల్లి

శంకర్పల్లి మున్సిపల్ లో గణేష్ నగర్ లోని ప్రవీణ్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ చిన్ననాటి స్నేహితుల తో కేక్ కటింగ్ శాలువాలతో సన్మానం చేస్తున్న గణేష్ నగర్ యువకులు ఈ కార్యక్రమంలో (లడ్డు. చిన్న. కన్నా .రఘు. గుండప్పప్రవీణ్. తరుణ్. బన్నీ.) తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
22-01-2024
5

# పచ్చని పల్లెల్లో రాజకీయ బేధాలు లేకుండా కలిసి అభివృద్ధి చేసుకోవాలి

## ఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

రాంచంద్రపల్లి నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంబానికి ముఖ్య అతిలుగా ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి హాజరై ప్రారంభించారు .అనంతరం పాఠశాల ఆవరనలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో మాట్లాడుతు రాజకీయం ఎన్నికలప్పుడే కాని, గ్రామప్రజలంత ప్రేమతో కలిసియుం డాలని అన్నారు. పచ్చని పల్లెల్లో పల్లెవాసులు రాజకీయా బేధాలు లేకుండా అభివృద్ధి గ్రామాలను చేసుకోవాలని అన్నారు. నేను విద్య, వైద్య, ఉపాది ప్రజలకు అందేవిదంగా, పనిచేస్తానన్నారు. రాజకీయనాయకులు బాగు పడ్డారని, ప్రజలకుడా బాగుండాలని అన్నారు. నేను అవితికి పాల్పడనని, ఎవరన్న అవినీతికి పాల్పడితే ఊరకునేది లేదని అన్నారు. కార్యక్రమములో ఈయనతో పాటు స్థానిక సర్పంచ్ వెంకన్న,ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి, ఎంపీపీ మాస్తప్రభాకర్.ఎంపీటీసీ. అలాగే,మహేష్,సురేష్, గ్రామ పంచాయతి సెక్రెట్రి.గ్రామప్రజలు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



# బాక్సింగ్ పోటీలో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



టైమ్స్ అఫ్ వార్త,మందమర్రి:-

చండీగఢ్ రాష్ట్రంలో నిర్వహించిన సౌత్ ఏషియన్ సవటే ఫ్రెంచ్ బాక్సింగ్ ఛాంపియన్షిప్-2024 పోటీల్లో పట్టణానికి చెందిన ప్రభుత్వ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) విద్యార్థులు సత్తా చాటి, పలు పతకాలు కైవసం చేసుకున్నారు. 42కేజీల అండర్-14 ఫైటింగ్ విభాగంలో పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి కే కార్తికేయన్ వెండి పతకం సాధించగా,45 కేజీల అండర్-17విభాగంలో కే వంశీకృష్ణ కాంస్య పతాకం సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను,కోచ్ రంగు శ్రీనివాస్ లను పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణ రెడ్డి అభినందించారు.

# బారాస నుండి కాంగ్రెస్‌లో చేరిన గ్రామ కమిటీ నాయకుడు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల కేంద్రం బి ఆర్ఎస్ పార్టీ బీసీ ఉపాధ్యక్షుడు బాలాజీ ఆదివారం బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



# బాన్సువాడలో గంజాయి పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గౌలిగూడ ప్రాంతంలో గంజాయి అమ్ముతున్నట్లు పక్క సమాచారం రావడంతో కామారెడ్డి టాస్క్ ఫోర్స్ పోలీసులు ఓ ఇంట్లో తనిఖీలు నిర్వహించి గంజాయిని పట్టుకున్నారు. గంజాయి తో పాటు నిందితుడిని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. నిందితుడుపై కేసు నమోదు చేశారు. విద్యార్థులు, యువకులు, కార్మికులకు, 150 రూపాయలకే పాకెట్ చొప్పున విక్రయిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

# బాన్సువాడ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా మాసాని అశోక్ రెడ్డి ఎంపిక..



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్స్వాడ పట్టణ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా మాసాని అశోక్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేయరు సమావేశంలో సంఘ సభ్యులు అందరూ ఆయన్నుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అశోక్ రెడ్డినిమాజీ ఎమ్మెల్యే,బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ఏనుగు రవీందర్ రెడ్డి తో పాటు పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెడ్డి సంఘం అభివృద్ధికి శాశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# ఎస్టి గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**ఏనుగు రవీందర్ రెడ్డికి వినతిపత్రం అందించిన ఉపాధ్యాయులు..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఏనుగు రవినారెడ్డి ని ఆదివార కలిసిన గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ( ట్రైబల్ వెల్ఫేర్) వారి యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోర దం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థలలో పనిచేయుచున్న పార్ట్ టైం (గెస్ట్) టి.జి.టి. , పి.జి.టి., జెఎల్స్, పి.ఇ.టి., లైబ్రెరియన్ సిబ్బంది గత 8 సంవత్సరాలు పైబడి ఈ విద్యా సంస్థలలో పనిచేయుచున్నాము. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తరగతులుబోధించటముతోపాటు నైట్ డ్యూటీలు,హాలిడే డ్యూటీలు నైట్ స్టేలు చేస్తున్నాము, హౌస్ మాస్టర్గా పనిచేస్తు విద్యార్థుల భవిష్యత్ కోసం రాత్రి, పగలు కష్టపడి పనిచేయుచున్నాము. కాని మాకు ఇచ్చే జీతభత్యాలు చాలా తక్కువగా ఉన్నాయి. టిజిటి.పిజిటి జీతము రూ. 18,200/-,జేఎల్ఎస్.జీతము రూ. 23,400/-ఈ జీతభత్యాలతో మా కుటుంబాలను పోషించడము చాలా భారంగా మారింది. కాని సంవత్సరములో 10 నెలల జీతము మాత్రమే ఇవ్వడము జరుగుచున్నది. ఇతర గురుకులాలో బి.సి. వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్,గురుకులాల్లో జీతభత్యాలు వేరువేరుగా ఉన్నాయి. బిసి గురుకులలో టీజీటి రూ. 23,000/-, పిజిటి రూ. 25,000/-, జె ఎల్ ఎస్ రూ. 27,000/- ఉన్నాయి. అదేవిధంగా మైనారిటీ గురుకులాల్లో టీజీ టి 27,000/-, పిజి టి. 31,000/- 28 జేఎల్ఎస్ 37,000/- అదేవిధంగా అందరముకూడా ఒకే రకముగా విధులు నిర్వర్థించిన విద్యాబోధన చేసిన జీతభత్యాలలో చాలా వ్యత్యాసము ఉన్నది. అందుకని మాకు అన్ని గురుకులలతో సమానంగా జీతభత్యాలు ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. తాత్కాలిక ఉద్యోగుల జీతాల చెల్లింపును యధావిధిగా కుబేర్ ద్వారా కొనసాగించా,ప్రస్తుత నోటిఫికేషన్ ద్వారా నియమింపబడిన నూతన ఉపాధ్యాయుల వలన ఎవరైనా తాత్కాలిక ఉపాధ్యాయుల కు ఇబ్బంది కలిగినట్లయితే కొన్ని సంవత్సరములు నుంచి పనిచేయుచున్న వారిని తక్షణమే మరో చోట ఖాళీగా ఉన్న పోస్టు లో నియమించాలి. ఈ కార్యక్రమంలోగిరిజన గురుకుల పాఠశాలలకాంటాక్ట్ ఉపాధ్యాయులు,తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షల మేరకే పాలన

**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**



టైమ్స్ అఫ్ వార్త,మందమర్రి:-

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా కాంగ్రెస్ హయాంలో నియోజకవర్గంలో, రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న సులబ్ కాంప్లెక్స్ సముదాయానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణ ప్రజలు సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని తన దృష్టికి తీసుకు వచ్చారని, ఎన్నికల ప్రచారంలో తాను ఇచ్చిన హామీ మేరకు సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందని, మరో రెండు, మూడు నెలల్లో అందరికీ అందుబాటులోకి సులబ్ కాంప్లెక్స్ తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. నాణ్యమైన సులబ్ కాంప్లెక్స్ నిర్మించడంతోపాటు దాన్ని సరైన విధంగా వినియోగించుకునే విధంగా సులభ్ కాంప్లెక్స్ ను నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని, దానికి అనుగుణంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలోని టిఎస్ ఆర్టీసీ బస్టాండ్ ను సైతం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఇట్టి అంశాన్ని వెంటనే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి, బస్టాండ్ ను అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శంకుస్థాపక విచ్చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మహిళలు మంగళహారతులు ఇచ్చి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, మందమర్రి సిఐ జి మహేందర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ పి చంద్రకుమార్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమలరెడ్డి, బండి సదానందం యాదవ్, దుర్గం నరేష్ నేత, పైడిమల్ల నర్సింగ్,రమేష్,పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామనామ స్మరణ తో ఆధ్యాత్మికంగా మారిన కూకట్ పల్లి పురవీధులు

**500ల సంవత్సరాల హిందువుల కల నెరవేరుతుంది... రాజేశ్వర్ రావు**

**భక్తుల భారీ బైక్ ర్యాలీ లో పాల్గొన్న రాజేశ్వర్ రావు ఈ ర్యాలీతో హిందువుల ఐక్యత మరోమారు ఋజువైంది....**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి డివిజన్ లో గల రామాలయం నుండి శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర సంచాలన సమితి కూకట్ పల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని శ్రీరాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో హిందూ బంధువులు, రామ భక్తులు పాల్గొన్నారు. రామాలయం నుండి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ కూకట్ పల్లి పురవీధుల నుండి బాలాజీ నగర్, కేపీహెచ్.బీ కాలనీ, భాగ్యానగర్ కాలనీ, వివేకానంద నగర్ కాలనీ ల గుండా తిరుగుతూ రామాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ%ొా% 500ల సంవత్సరాల హిందువుల కల రేపటితో నెరవేరుతుందని అన్నారు. ఈ ర్యాలీతో హిందువుల ఐక్యత మరోమారు ఋజువైందని అన్నారు. ఈ ర్యాలీనీ అనేక మంది హారతులతో స్వాగతం పలికారని అన్నారు. సోమవారం ప్రతి ఒక్కరూ రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని, సాయంత్రం దీపాలు వెలిగించాలని అన్నారు. ముందుగా అయోధ్య బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమ శుభాకాంక్షలు తెలిపారు. జై శ్రీరాం, జై హనుమాన్, రామ లక్ష్మణ జానకి జై భోలో హనుమానికి అంటూ నినాదాలతో కూకట్ పల్లి మారుమ్రోగింది. ఈ ర్యాలీలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందూ బంధువులు, రామ భక్తులు పాల్గొన్నారు...

# కేటీఆర్ అధ్యక్షతన మల్కాజ్ గిరి పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం

**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారాస విజయం సాధించే దిశగా కృషి చేయాలి.. కేటీఆర్**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆదివారం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలోని కేటీఆర్ అధ్యక్షతన జరిగిన మల్కాజ్ గిరి పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం లో భాగంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్లు, కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భారాస విజయం సాధించే దిశగా కృషి చేయాలని ..మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం కొద్ది శాతం ఓట్ల తేడాతోనే పార్టీ ఓటమిపాలైందని, లోపాలు ఏమన్నా ఉంటే సరిదిద్దుకుని ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం లోని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ..వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు వెళ్తున్నామని అందుకే కూకట్పల్లి నియోజకవర్గంలోని 72 వేల అత్యధిక మెజారిటీతో తనని గెలిపించారని.. ఇదేవిధంగా కృషిచేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ నుంచి అత్యధిక మెజారిటీ అందిస్తామని హామీ ఇచ్చారు.. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని అభినందిస్తూ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించిన వారిలో ముందు వరుసలో ఉన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజానాయకుడిగా కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రజలకు అన్నా అంటే నేనున్నానంటూ అండగా ఉంటున్నారని ..ఇదే ధోరణి తో ముందుకు వెళ్లాలని కోరారు...

# నసురుల్లాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండల కేంద్రం గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారంకాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడునందు పటేల్, సర్పంచ్ అరిగేసాయిలు, తోపాటుమాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ కాంగ్రెస్నా యకులు, కార్యకర్తల, సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. నసురుల్లాబాద్ గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అయినాల లింగం,ఉపాధ్యక్షులుగా డోన్ గావ్ విటల్, అబ్దుల్ రహీం,ప్రధాన కార్యదర్శిగా బోధనం సాయిలు, కార్యదర్శులుగా రాంపురం సాయిబాబా, బాన్సు వాడ విటల్, కోశాధికారిగా వసీం, సోషల్ మీడియా ఇన్చార్జిగా భో దా నం హరీష్, గైని సాయి కుమార్, కార్యవర్గ సభ్యులు గా ఫయాజ్, కూని సాయ గౌడ్, ఉల్లంగ గంగారాం, కటికే హను మాన్లు, గునిగే మహేందర్, కారేపల్లి పోచయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్ పేర్కొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 22-01-2024


# ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొన్న జిల్లా ఉపాధ్యాయుడు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

భారతదేశ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్, డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో హర్యానాలోని ఫరీదాబాద్ లో జనవరి 17 నుంచి 20 తేదీ వరకు ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ లో కామారెడ్డి జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు విజయగిరి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ కమిటీ దేశవ్యాప్తంగా నిష్ణాతులై, విషయ పరిజ్ఞానం గల ఉపాధ్యాయులను వివిధ దశలలో పరీక్షించి ఆహ్వానం పంపింది .అందులో కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విజయగిరి రామకృష్ణ ను ఎడ్యుకేషన్ ఫర్ ఆస్పైరింగ్ ఇండియా - నేషనల్ సైన్స్ టీచర్స్ వర్క్ షాప్ విభాగమందు ఎంపికై భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ విభాగంలోదేశవ్యాప్తంగా వినూత్నమైన, అంకిత భావంతో కూడిన ఉపాధ్యాయులను, విద్యావేత్తలను సేకరించడం దీని లక్ష్యం. ఇందులో పాల్గొనేవారు కార్యాచరణ ఆధారిత అభ్యసన బోధనా పద్ధతులు వివిధ ఆవిష్కరణలను పంచుకుంటారు. ఈ సదస్సులో ప్రముఖ శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులు, వివిధ విభాగాల అనుసంధానకర్తలు భాగస్వాములు అవుతారు. ప్రయోగాత్మక అభ్యసనాన్ని ప్రోత్సహించడానికి ఈ ఫెస్టివల్ ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంపై రామకృష్ణ మాట్లాడుతూ ఈ విభాగంలో ప్రపంచంలోని 33 దేశాలకు చెందిన విద్యావేత్తలు పాల్గొన్నారని, మలేషియా, సింగపూర్ ,కెన్యా ,సిరియా వంటి దేశాల విద్యావేత్తలు తమ తమ దేశ విద్యా బోధనా పద్ధతుల గురించి వివరించారని తెలిపారు. మన దేశంలో కొనసాగుతున్న నూతన జాతీయ విద్యా విధానం - 2020




గురించి విద్యార్థుల్లో కృత్యాధార బోధన వ్యూహాల ద్వారా చర్చ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత కేంద్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ,డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ మంత్రి జితేంద్ర ప్రధాన్‌శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచ దేశాలలో మన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్నామని, హర్యానా ముఖ్యమంత్రి మనోహర్లాల్ కట్టర్ మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్స్ ద్వారా దేశ నిర్మాణాన్ని, భావితరాలకు ఉత్తమ విద్యార్థులను యువ శాస్త్రవేత్తలను అందించేది ఉపాధ్యాయులేనని అందుకు ఈ సదస్సు ఒక సాధనంగా ఉపయోగపడాలని తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తలు,ఐఐటి ఖరగ్పూర్ కు చెందిన ప్రొఫెసర్లు తమలో నూతన ఉత్తేజాన్ని నింపారని, గణితము, సైన్స్ పైన జరిగిన ఆవిష్కరణలపై సదస్సులో ప్రయోగాత్మకంగా సమాచారాన్ని పంచుకోవడం నిజంగా సంతోషాన్నిచ్చిందని తెలిపారు. రామకృష్ణ జనవరి - 2023లో కేరళలోని త్రిశూర్ లో జరిగిన దక్షిణ భారతదేశ సైన్స్ ఫెయిర్ లో తెలంగాణ నుండి పాల్గొని ఇస్రో వారిచే ప్రతిష్టాత్మక పురస్కారాన్ని పొందారని అలాగే జాతీయ నూతన విద్యా విధాన సదస్సు తన పరిశోధన ద్వారా ప్రాజెక్టు డాక్యుమెంటేషన్ ప్రదర్శించి అందరి మన్ననలు పొంది విశిష్ట గణిత ఉపాధ్యాయ పురస్కారాన్ని, అబ్దుల్ కలాం పురస్కారాన్ని పొందారని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి , ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న జిల్లా సైన్స్ అధికారి సిద్ధరామిరెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎపిహెచ్ బి లొని ఇండిస్ వన్ సిటీ గేటెడ్ కమ్యూనిటీ హాల్ లో ఘనంగా శ్రీరాముని శోభయాత్ర



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా వాడవాడనా శ్రీరామ నామజపంతో ప్రజలందరూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా కేపీ. హెచ్. బి కాలనీలోని ఇండస్ వన్ సిటీ గేటెడ్ కమ్యూనిటీలో సోమవారం జరగబోయే అయోధ్య రామ మందిరంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట నేపథ్యంలో నేడు గేటెడ్ కమ్యూనిటీలో చిన్న పిల్లలు తో కలిసి శ్రీరామ సీతా లక్ష్మణ,హనుమాన్ విగ్రహాలను చేతబుని కన్నుల పండుగగా శోభాయాత్రను నిర్వహించారు. అనంతరం పిల్లలతో వినూత్న కార్యక్రమాలకు స్వీకారం చుట్టారు.సోమవారం జరగబోయే రాములవారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని గేటెడ్ కమ్యూనిటీ లో ఉన్న ప్రతి ఒక్కరూ చూసే విధంగా ప్రత్యేక స్క్రీన్ లను ఏర్పాటు చేస్తున్నట్లు కమ్యూనిటీ నిర్వాహకులు వెల్లడించారు. 500 ఏళ్ల కల రేపటితో నెరవేరనుందని ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రాములవారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం భారతదేశ వ్యాప్తంగా చూసేందుకు అందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ హరి కిషన్, ఆనంద్ కుమార్, నారాయణ్ దాస్, ప్రీతం రెడ్డి, చంద్రశేఖర్,అడ్వకేట్ అంజలి,సుధాకర్,నీత్,గుప్తా,మీనా,తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా సిటీ టైగర్ రమణన్న జన్మదిన వేడుకలు

## అందరివాడు... మన సిటీ టైగర్ పి. వి. శ్రీరమణన్న..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రజల మనిషి నిరుపేదలకు సహాయం చేసే మనసున్న మారాజు, ప్రత్యక్ష రాజకీయాల కు దూరంగా ఉంటూ, ప్రజాసేవే పరామా వధిగా భావించే వ్యక్తి. కేపిహెచ్ బి కాలనీ లొ ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను ఉన్నానంటూ ముందుకు వచ్చే పి వి శ్రీరమణ అంటే, కూడా నియోజకవర్గ ప్రజలు అభిమానులు,ముద్దుగా పిలుచుకొనే సిటీ టైగర్ అంటే కూకట్ పల్లి నియోజకవర్గం లొ తెలియని వారు ఉండరు. ఒకప్పుడు పిజేఆర్ కు నమ్మినబంటు గా , పిజేఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. పిజేఆర్ మరణం తర్వాత రాజకీయాల కు దూరంగా ఉంటూ, ప్రజా సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు.ఆదివారం సిటీటైగర్ జన్మదిన వేడుకలు కేపిహెచ్ బి కాలనీ లొ చాలా ఘనంగా, అంగరంగ వైభవం గా నిర్వహించారు. రాజకీయాలకతీతంగా, ప్రతి ఒక్కరూ పీ.వి శ్రీ రమణ, సిటీ టైగర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు..

# నేడే భవ్య మందిరంలోకి బాల రాముడు

ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించనున్నారు. ఇందుకోసం శ్రీరాముడి జన్మస్థలిగా భావించే అయోధ్యను అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఎక్కడ చూసినా ఆధ్మాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. దేశంలోని వివిధ ఆలయాల్లోనే కాకుండా విదేశాల్లో సైతం ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వాషింగ్టన్ డిసి మొదలుకొని పారిస్, సిడ్నీ సహా దాదాపు అరవై దేశాల్లో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విశ్వ హిందూ పరిషత్( విహెచ్‌పి), ఆయా దేశాల్లోని హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రాణప్రతిష్ఠ కోసం 'యజమానులు'గా దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి 14 జంటలను ఎంపిక చేశారు. ఈ నెల 16న ప్రారంభమైన ప్రాణప్రతిష్ఠకు ముందు చేపట్టాల్సిన క్రతువులు సోమవారం ముగుస్తాయని ఆలయ ట్రస్టు కార్యదర్శి చంపత్ రాయ్ తెలియజేశారు. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన 51 అంగుళాల రామ్‌లల్లా విగ్రహాన్ని గురువారం ఆల య గర్భగుడిలో ఉంచడం జరిగింది. వస్త్రంతో కళ్లు కప్పి ఉంచిన కొత్త విగ్రహం తొలి ఇమేజిని శుక్రవారం విడుదల చేశారు.

తూర్పునుంచి ప్రవేశం : ఆలయంలోకి ప్రవేశం తూర్పువైపునుంచి, నిష్క్రమణ దక్షిణం వైపునుంచి ఉంటాయని చం పత్ రా య్ చెప్పారు. ప్రధాన ఆలయం మూడంతస్థుల్లో ( జిం2) ఉంటుంది. భక్తులు ఆలయంలోకి చేరుకోవడానికి తూర్పువైపునుం చి 32 మెట్లు ఎక్కాల్సి ఉంటుంది. సంప్రదాయ నాగర శైలిలో ని ర్మించిన ఆలయం 380 అడుగుల పొడవు, 250 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎ త్తు ఉంటుంది. ప్రతి అంతస్థు 20 అడుగుల ఎత్తు కలిగి ఉం టుంది. ఆలయంలో మొ త్తం 392 స్తంభాలు, 44 గేట్లు ఉం టా యి. ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేయడానికి కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నా యి. పటణంలోని అన్ని ప్రధాన కూడళ్లలో బహుళ అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఉత్తరప్రదేశ్ పో లీసు బలగాలతో పాటుగా కేంద్ర పారా మిలిటరీ దళాలను కూడా ఇందుకోసం ఉపయోగించుకుంటున్నారు. నగరంలోని ప్రతి కూడలిలోను సులభంగా తరలించడానికి వీలుగా ఉం డే బారియర్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రముఖులు తిరిగే సమయంలో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడానికి పోలీసులు వీటిని ఉపయోగిస్తారు. రసాయనిక, బయోలాజికల్, న్యూక్లియర్ దాడులను,భూకం పాలు లాంటి ప్రకృతి వైపరీత్యాలను సైతం ఎ దుర్కోగల పలు ఎన్‌డిఆర్‌ఎఫ్ ప్రత్యేక బృందాలను సైతం రంగంలోకి దిం చారు. అలాగే ఎముకలు కొరికే చలిని దృష్టి లో ఉంచుకుని ఆరోగ్య అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సైతం అధికారులు ఏర్పాటు చేశారు. ఇందుకోసం నగరంలోని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో బెడ్స్‌ను ప్రత్యేకించారు. ఎ యిమ్స్‌లాంటి సంస్థలనుంచి నిపుణులైన వైద్యులను కూ డా సిద్ధంగా ఉంచారు.

పుష్ప శోభ : ప్రాణప్రతిష్ఠ కోసం అయోధ్య రా మాలయాన్ని పూలతో అం దంగా అలంకరించారు. నగరమంతా కూడా ఆధ్మాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. ఎటు చూసినా 'శుభవేళ రానే వచ్చింది','అ యోధ్య సిద్ధమయింది' అనే పోస్టర్లే దర్శనమిస్తున్నాయి. రా మాయణ ఘట్టాలకు చెందిన పోస్టర్లు, బానర్లు ఎక్కడ చూ సినా దర్శనమిస్తున్నాయి, ముఖ్యంగా రామ్ మార్గ్, సరయూ నదీ తీరం, లతా మంగేష్కర్ చౌక్ ప్రాంతాలు ఇలాంటి పోస్టర్ల తో చూపరులను అకట్టుకుంటున్నాయి. ఇక పట్టణంలోని వివిధప్రాంతాల్లో రామలీలా, భాగవత కథలు భజన్లు లాంటి సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సరయూ నదీ తీరం లో ప్రతి రోజూ సాయంత్రం ఇచ్చేనదీ హారతిని తిలకించడానికి భక్తులు పోటెత్తుతున్నారు.సోమవారంప్రభుత్వరంగ బ్యాంకులు,బీమాసంస్థలు,ఆర్థిక సంస్థలను సగం రోజు మూ సి ఉంచుతారు. స్టాక్ మార్కెట్‌కు కూడా సెలవు ప్రకటించారు.


# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృదే ప్రధాన లక్ష్యం..

## ప్రజల సమస్యల పరిష్కారమే తన మొదటి కర్తవ్యం..

## కూకట్ పల్లి డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి బస్తి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది..

## వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్....

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి డివిజన్,శేరిలింగంపల్లి నియోజకవర్గం..ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని తెలిపారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..కూకట్పల్లి డివిజన్ పరిధిలోని పాపరాయుడు నగర్, ఆస్బెస్టాస్ కాలనీ,పాపి రెడ్డి నగర్,హనుమాన్ నగర్,ప్రగతి నగర్,దినబంధు కాలనీ నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు స్థానిక నాయకులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు,స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కోటిగా పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొండల్ రావు,గల్ రెడ్డి,వంశీ, నవీన్ రెడ్డి, తిరుపతి రావు, బాలరాజు, శ్రీనివాస్ రావు, హరనాథ్, ఉదయ్ రావు, నర్సయ్య, తిరుపతి రావు, మెహ్రాజ్, షరీఫ్, యూనిస్, రఫిక్,శ్రీనివాస్, రమేష్, మల్లేష్, విజయ్,ఇసాక్ అహ్మద్, అజఘర్,రహీం,జహీర్ ఖాన్, జుబేర్, రామాంజనేయులు, అజామ్ ఖాన్, ఆంజనేయులు, జివి రావు,శ్రీనివాస్ రెడ్డి,యాదగిరి, మాణిక్యం, ఎల్లారెడ్డి, ఓంహారయ్య, వెంకటేష్, విరేశం,ం'వి కుమార్, రమేష్, వాసీమ్, సాయి, నితిన్, కేశవులు, సంతోష్ రెడ్డి,దామోదర్ రెడ్డి,దిలీప్ కుమార్ గౌడ్,శంకర్ రావు,రఘు గౌడ్,విష్ణు, బలరాజ్, వెంకటేష్, అంజయ్య, మల్లేష్, త్రిమూర్తులు, యాదయ్య, ముత్తయ్య,ఎల్లయ్య గౌడ్, నాగేంద్ర, బ్రాహ్మణ, గోవర్ధన్ రావు, మండులా శివ కుమార్, వెంకటేష్, పోషల్ రాజు,కుమార్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి, అరుణ్,ఎం.డి సయిద్, సాయిలు, నర్సింహ గౌడ్,వెంకటేష్,సురేష్,సోపాన్ రావు, మరియమ్మ, మల్లేష్, రాము,రామ్ రెడ్డి, కృష్ణ, కిష్టయ్య, దుర్గ ప్రసాద్,రామాంజనేయులు, శ్రీనివాస్,మహేష్, లక్ష్మీనారాయణ,సాగర్ గౌడ్, ఏకనాథ్, రవి కిరణ్, సత్తయ్య, నర్సింహ చారి,క్రాంతి కుమార్, మల్లికార్జున్, చంద్రశేఖర్, దేశరథ్, గణేష్, ఆవుల రాజు, చంద్ర రెడ్డి, మోహన్ రాజ్, ప్రభాకర్, శేఖర్, కొండల్ రావు, వెంకటేష్, లింగరాజు, రాజు రాకేష్, రవి, శాంసన్, మహేష్,రామకృష్ణ,లక్ష్మణ్ గౌడ్, మహేష్, పరు శురాం, రాము,శ్రీకాంత్,వీరా చారి,రామ్ చందర్,రేణు కుమార్,మహిళలు సులోచన, మౌనిక, మమత, లావణ్య,దేవికా, మీనా, శ్రావణి, వాణి, అలివేలు, అరుణ,వెంకట సుశీల, ఇందిరా, బస్తి నాయకులు, కమిటీ సభ్యులు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

# రామ శ్రీనివాస్ లేని లోటు తీర్చలేనిది

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టిఆర్పిఎస్)వ్యవస్థాపక అధ్యక్షుడు రామ శ్రీనివాస్ లేని లోటు తీర్చ లేనిదని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల బాపూజీ, జిల్లా అధ్యక్షుడు చిలగాని సుదర్శన్ లు తెలిపారు. పట్టణంలోని అంగడి బజార్ పద్మ శాలి సంఘం భవనంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చిలగాని సుదర్శన్ ఆద్వర్యంలో ఆదివారం రామ శ్రీనివాస్ సంతాప సభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల బాపూజీ హాజరయ్యారు. ఈసందర్భంగా పద్మశాలి కుల బాంధవులు ముందుగా శ్రీనివాస్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి, అనంతరం శ్రీనివాస్ చిత్ర పటానికి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం బాపూజీ, సుదర్శన్ లు మాట్లాడుతూ, రామ శ్రీనివాస్ మృతి పద్మశాలి సంఘానికి తీరనిలోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలిమల అంజన్న, జిల్లా కోశాధికారి ఎన్నం లక్ష్మీనారాయణ, నాయకులు గుండేటి నాందేవ్, శ్యామల సత్యనారాయణ, గాదాసు శంకరయ్య, ఉడుత చంద్రమౌళి, బండారి రాజేశం, మెండ భాస్కర్,మార్కండేయ, చిలగాని చంద్రయ్య, ఎన్నం రాజ్ కుమార్, సత్యనారాయణ, బూర్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వప్నలోక్ నూతన కార్యవర్గం ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి

కామారెడ్డి పట్టణం స్వప్నలోక్ కాలనీలో స్వప్నలోక్ కాలనీ నూతన అసోసియేషన్ కమిటీని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొడకల గోవర్ధన్, ఉపాధ్యక్షులు పసులాది రాజు, ప్రధాన కార్యదర్శి మాలవత్ దశరథ్, కోశాధికారిగా వజీర్ మారుతి రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా సలహాదారులుగా నీలం రమేష్, పడిగెల రాములు, సర్దార్ రెడ్డి, ఈగ సత్యనారాయణ, ముకద్దం స్వామి, రామశంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల నిర్వహణ అధికారిగా మెంగవరం పవన్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గోవర్ధన్ మాట్లాడుతూ నాపై నమ్మకముంచి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ధన్యవాదాలు అని, కొత్తగా ఎన్నికైన సభ్యులు అందరు కాలనీ అభివృద్ధికి అవసరమైన కృషి చేయాలని కాలనీ అసోసియేషన్ తరపున అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వప్నలోక్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా మొహమ్మద్ షబ్బీర్ ఆలీ నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా పట్టణ నాయకులు ఇందిరా చౌక్ వద్ద పటాకులు పెల్చ స్వీట్లు పంచుకున్నారు. షబ్బీర్ ఆలీ కి తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ హొదా కల్పించినందుకు గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా పట్టణ నాయకులు షబ్బీర్ ఆలీకి శుభాకాంక్షలు తెలిపారు.గత కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు మర్రి చెన్నారెడ్డి సీఎం క్యాబినెట్ లో విద్యుత్ శాఖ ఉర్దూ మైనారిటీ శాఖ మంత్రి గా అతి చిన్న వయసు 30 సంవత్సరం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్నది షబ్బీర్ ఆలీ కి షబ్బీర్ ఆలీ సేవలు మరిన్ని కాంగ్రెస్ పార్టీ కి అవసరం అని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## ఆర్టిప ఇన్స్పెక్టర్ విద్యాధర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా ద్విచక్ర ఆటో డ్రైవర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ విద్యాధర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం ద్వారానే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత అవగాహన కలిగి ఉండాలని, ఇష్టానుసారంగా వాహనాలు నడపడం ద్వారా మీ యొక్క విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని.నీ మీద ఆధారపడిన మీ కుటుంబ సభ్యులు వీధిన పడుతున్నారని,కచ్చితంగా ప్రతి వాహనదారుడు మీ వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలను ,వెంట ఉంచుకోవాలని,ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (22-01-24)ff_times of varha main (13-2).qxd 1/22/2024 6:13 AM Page 7




టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
22-01-2024



## హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ హరికృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ హరికృష్ణ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆదేశానుసారం నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాసిన్ తరాడియ ఆధ్వర్యంలో జిల్లా సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా హ్యాండ్ బాల్ క్రీడారంగా అభివృద్ధితోపాటు ఈ సంవత్సరం నిర్వహించవలసిన వివిధ క్రీడా పోటీలకు సంబంధించి చర్చించారు. హ్యాండ్ బాల్ క్రీడలో ఎంతమంది క్రీడాకారులు ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారని వారిని మరింత ప్రోత్సహించడంతోపాటు రానున్న తరానికి హ్యాండ్ బాల్ క్రీడలో ప్రావీణ్యులుగా తీర్చిదిద్దే ప్రణాళికను రూపొందించనున్నట్లు కార్యదర్శి యాసీన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ యాసిన్ తరాడియా, కోశాధికారిగా ఎం. శ్రీనివాస్ తోపాటు మిగతా సభ్యులు నూతన కార్యవర్గంలో ఎన్నికయ్యారు. రాష్ట్ర సంఘం నుంచి డాక్టర్ మొహమ్మద్ జియావుద్దీన్, విష్ణువర్ధన్, ఒలంపిక్ సంఘం నుంచి నరసయ్య పరిశీలకులుగా వ్యవహరించారు. బాక్సింగ్ అసోసియేషన్ నుంచి ఇంటర్నేషనల్ బాక్సర్ మహమ్మద్ ఎతేషాముద్దీన్ పాల్గొన్నారు.

# దశాబ్ద కాలాల పాటు కల నెరవేరుస్తుంది

టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద

జుక్కల్ నియోజకవర్గమంతా రామమయంతో నిండిపోయింది 5 దశాబ్దాల పోరాట ఫలితంగా నేడు ప్రత్యక్షంగా కలలుగన్న కళ నెరవేరుస్తున్నందున చాలా ఆనందంగా ఉందని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు రాముని స్థలంలో అక్రమంగా నిర్మించిన బాబరి డంచాను తీసివేయాలని సంకల్పంతో 1987 నుండి కార్యచరణ ప్రారంభమై 1990లో మొదటి కర సేవకి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం ఆర్ఎస్ఎస్ సరసంఘ చాలక్ దేవరాస్ జి కార్యకర్తలను పూర్తిస్థాయిలో నిమగ్నం కావాలని కోరడం, దానితో మొదటి కరసేవ ప్రారంభమైంది. అనేక లక్షల మంది ప్రజలు కరసేవకి బయలుదేరారు జుక్కల్ నియోజకవర్గం నుండి బిచ్కుంద మండలం నుండి 20 మంది, మద్దునూర్ మండలం నుండి ఆరుగురు, జుక్కల్ మండలం నుండి అయిదుగురు, పిట్లం మండలం నుండి ఇద్దరు, నిజాంసాగర్ మండలం నుండి నలుగురు కరసేవకే బయలుదేరినారు. ఆనాటి అనుభవాలని టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధితో పంచుకున్నారు.


**14 రోజులు జైల్లో ఉన్నాం.. మేస్త్రి హనుమాన్లు**

14 రోజులు ఘాజీపూర్ జైల్లో నిర్బంధించారూ అనంతరం 15వ రోజు విడిచిపెట్టారు ఆ తర్వాత దర్శనం చేసుకున్నాము.



**3 గ్రామ గ్రామాన రామకార్యం చేరవేశాం.. భాను దాస్..**

అన్ని గ్రామాలలో రాముడు యొక్క కార్యాన్ని తీసుకుపోవడానికి అవకాశం రాముడు కల్పించారని ఆ రోజు నుండి ఈరోజు వరకు మందిర నిర్మాణముచూసే భాగ్యం భగవంతుడు మమ్మల్ని కల్పించారు భానుదాస్..



**2, అనేక సంవత్సరాల కళా నెరవేరింది దర్పల్ దశరథ్..**



దశాబ్దాల కళ మా ముందు నెరవేరు తుందన చాలా ఆనందంగా ఉందని ఆ దృశ్యం మేము చూడడం భాగ్యంగా భావిస్తున్నాం అన్నారు

**రాముని యొక్క కార్యంలో ఉద్యోగం పైన పర్వాలేదు అధికారులు ఏమి చేసినా పర్వాలేదు అని**



సంకల్పంతో కరసేవలో పాల్గొన్నారు చాలా ఆనందంగా ఉందని మాటూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు

4 ఉద్యోగంలో ఉన్న పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి.

**5 ప్రజల ఆశీర్వాదాలు బాగున్నాయి .. తోట గంగారం**



కర సేవకు వెళుతుంటే ప్రజల ఆశీర్వాదాలు పుష్కలంగా లభించాయని గ్రామస్తుల కల నేడు నెరవేరుస్తుందని ఆనందం ఉందని వాజిద్ నగర్ తోట గంగారాం తెలిపారు.

# అసెంబ్లీ ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయండి

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి పత్రం అందించిన ఎమ్మెల్సీ కవిత**

**ఈ నెల 26న రౌండ్ టేబుల్ సమావేశం**

**బీసీ సంఘాలు, ప్రొఫెసర్లు, మేధావులు, రాజకీయ పార్టీలకు ఆహ్వానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు భారత జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఉదయం హైదర్ గూడలోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో స్పీకర్ ను కలిసి ఎమ్మెల్సీ కవిత వినతి పత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ... బీసీల కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన సంఘ సంస్కర్త అయిన జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని స్పీకర్ ను కోరామని వెల్లడించారు. గతంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోరాటం చేసి అసెంబ్లీ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించుకున్నామని, ఇప్పుడు అదే స్ఫూర్తితో పూలే విగ్రహం కోసం కూడా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 11న పూలే జయంతి లోపు స్పీకర్, ప్రభుత్వం స్పందించి సానుకూల నిర్ణయాన్ని తీసుకుంటారని భావిస్తున్నామని తెలిపారు. అంటువంటి సమతా మూర్తులను, సమానతత్వాన్ని ప్రబోధించినటువంటి మహనీయులను అసెంబ్లీకి వెళ్లే వాళ్లు చూస్తే చట్టాలు చేయడంలో, ప్రజలకు న్యాయం కల్పించడంలో స్ఫూర్తి ప్రదాతగా ఉంటారని చెప్పారు. ఏప్రిల్ 11 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారత్ జాగృతి ఆధ్వర్యంలో ఇతర బీసీ సంఘాల మద్దతును తీసుకొని వివిధ కార్యక్రమాలు చేపడుతామని ప్రకటించారు. ప్రతి గ్రామం నుంచి ఈ డిమాండ్ వచ్చేలా చేస్తామని స్పష్టం చేశారు. దేశంలో అత్యధిక జనాభా కలిగిన బలహీన వర్గాల సమూహానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం ఉండాలన్న చర్చ దేశమంతా జరుగుతోందని చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం ప్రాతినిధ్యం కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, బీసీ జన గణన చేపడుతామని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు హామీలు ఇచ్చాయన్నారు. భారత్ జాగృతి చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తి చేశామని గుర్తు చేశారు. బతుకమ్మ పండగకు రాష్ట్ర పండగ హోదా ఇవ్వాలని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోనే డిమాండ్ చేసి సాధించుకున్నామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు అసెంబ్లీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తాము అలుపెరగని పోరాటం చేసి సాధించామని వివరిం చారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీపై యుద్ధం చేసి ఢిల్లీ స్థాయిలో ఉద్యమించి మహిళా బిల్లుపై దేశవ్యాప్తంగా చర్చకు తీసుకొచ్చామని, తద్వారా మహిళా రిజర్వేషన్లను సాధించుకో వడంలో భారత్ జాగృతి కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.

**వినతి పత్రంలోని అంశాలు...**

ఆధునిక భారతదేశంలో పునరుజ్జీవన ఉద్యమ పితామహుడిగా మహాత్మా జ్యోతీరావు పూలే కృషి చిరస్మరణీయం. అణగారిన వర్గాల పట్ల, మహిళల పట్ల వివక్షకు చరమగీతం పాడుతూ ఈ దేశంలో సామాజిక సమానత్వానికి బాటలు వేసిన ఆద్యులు వారు. సంఘాన్ని సంస్కరిస్తూనే వివక్షకు గురైన వర్గాల గుడిసెలో అక్షర దీపం వెలిగించిన కాంతిరేఖ పూలే. మహోన్నతమైన ఈ వ్యక్తిత్వం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, పూలేను తన గురువుగా ప్రకటించుకున్నారు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్. ఉన్నతమైన, ఉదాత్తమైన ప్రజాస్వామిక భావనలు చట్టసభలలో నిరంతరం ప్రతిఫలించాలనే ఉద్దేశ్యంతో మహనీయుల విగ్రహాలను ఆ ప్రాంగణంలో నెలకొల్పడం గొప్ప ఆదర్శం. గతంలో భారత జాగృతి నేతృత్వంలో జరిగిన ఉద్యమంతో ఉమ్మడి రాష్ట్రంలోనే అసెంబ్లీ ప్రాంగణంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు జరిగింది. ఇది మనందరికీ గర్వ కారణం. అదే కోవలోనే సమానత్వ స్ఫూర్తిని అనునిత్యం చట్టసభల స్మృతిపథంలో నిలిపే సదుద్దేశంతో మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహ ఏర్పాటు కూడా తెలంగాణ అసెంబ్లీలో జరగడం అవసరం. ఇది భారత జాగృతి సహా వివిధ సామాజిక సంస్థల, బీసీ సంఘాల చిరకాల కోరిక. తెలంగాణ స్వరాష్ట్రమై సుందర భవిశ్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటున్న సమయంలో సమానత్వ స్ఫూర్తి పతాక 'మహాత్మా జ్యోతీరావు పూలే' విగ్రహ ఏర్పాటు ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరింత ఇనుమడింప జేయగలదు. కావున వెను కబడిన వర్గాల నుండి ఎదిగిన బిడ్డగా తమరి ఆధ్వర్యంలోనే ఈ మహత్కార్యం జరగాలని అకాంక్షిస్తున్నాను. అందుకై అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా తమరిని సవినయంగా కోరుతున్నాను." అని వినతి పత్రంలో పేర్కొన్నారు.

**ఈ నెల 26న రౌండ్ టేబుల్ సమావేశం**

అసెంబ్లీ ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు అంశంపై ఈ నెల 26వ తేదీన హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఈ సమావేశంలో పాల్గొనాల్సిందిగా పలువురు ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మేధావులు, బీసీ సంఘాల నేతలను ఎమ్మెల్సీ కవిత స్వయంగా ఆహ్వానించారు. అన్ని రాజకీయ పార్టీలను కూడా ఆహ్వానించనున్నారు.

## బరాబర్ బొంద పెడతాం..

(మొదటి పేజీ తరువాయి)..

కాగా విజయం సాధించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇప్పటినుంచే వారి నియోజకవర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతూ వారి గుండెల్లో గోడు చేసుకుని వచ్చే ఎన్నికల్లో 100 స్థానాలు గెలుచుకునే స్థాయికి ఎదగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రతి రాజకీయ నాయకుడికి అధికారం ముఖ్యం కాదని ప్రజల ఇష్టాల మేరకే వారితో మమేకమై నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడితే గొప్ప పేరున సాధించి పెట్టు తుందని ఆయన గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో నాయకులు స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కృషి చేస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి, నల్గొండ సెగ్మెంట్లను గెలుచుకోవడం జరిగితే టిఆర్ఎస్ నాయకత్వం వారికి వారే ముక్కలు ముక్కలుగా విడిపోవటం ఖాయమని జోస్యం చెప్పారు. కేటీఆర్ కరెంట్ బిల్లులు కట్టవద్దని రైతులకు ప్రజలకు అదే రైతులు ప్రజలు రెచ్చిపోయి మీ మీదికి దాడులు చేసే ఆస్కారం ఉందని, తుదకు మీ ఆస్తులను ప్రజల గుంజుకునే ఆస్కారం ముందు ఉన్నదని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. టిఆర్ఎస్ పాలనాలో ప్రజలకు బెడ్ రూంలు కట్టించి ఇవ్వడంలో ఘోరంగా విఫల మైందని. అదే తాము ప్రతి గ్రామానికి 100 ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేయబోతున్నామని. లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలో నిర్ణయించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ట్రిబుల్ ఆర్ విషయంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి మణిహారం లాంటిదని తెలిపారు. రాయగిరి గ్రౌండ్ భూములు ఎంపి కల్లో అవక తవ కలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, తమ శాఖకు చెంది న అధికారులను రాయగిరి రింగ్ రోడ్డు భూములను పరిశీ లించి అలైన్మెంట్ మార్చేందుకు నివేదిక ఇవ్వాలని కోరినట్లు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మున్సిపల్ అర్బన్ గ్రామాలగుండా రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం తగదని, ఇందు కోసం తమ శాఖ అధికారులు రాయగిరి ట్రిబుల్ ఆర్ భూములను పరిశీలించి తమకు నివేదిక ఇస్తారని, అనంతరం తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి తుది నిర్ణయానికి వస్తామని వివరించారు. ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం తెలంగాణకు మణిహారం లాంటిదని ఇది పూర్తి అయితే ప్రపంచ దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తారన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుకోకుండా తన రాజకీయ జీవితం గురించి ప్రస్తావిస్తూ 2018లో తాను నల్గొండ ఎమ్మెల్యేగా ఓడిపోయిన అనంతరం, భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తనపై నమ్మకం ఉంచి భువనగిరి ఎంపీగా గెలిపించాలని ఆయన గుర్తు చేశారు. నల్లగొండ నియోజకవర్గ ప్రజలు తనను రాజకీయంగా జన్మిస్తే, భువనగిరి పార్లమెంట్ కు చెందిన ఏడు సెగ్మెంట్ల ప్రజలు నాయకులు కార్యకర్తలు తనకు రాజకీయంగా పునర్జన్మనిచ్చిందని కొమిరెడ్డి వెంక రెడ్డి గుర్తు చేశారు. తనను ఆరాధించిన ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా మిత్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. సందర్భంగా కలెక్టరేట్లో ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండాగే, జిల్లా అదనపు రెవెన్యూ అదనపు కలెక్టర్, ఏ భాస్కర్ రావు, పంచాయతి రాజ్ సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రోడ్డు భవనాల శాఖల ఇంజనీర్లు, రాయగిరి సమీపంలో నిర్మించే క్రికెట్ మల్టీ పర్పస్ స్టేడియం నిర్మాణం మనకోసం సిద్ధం చేసిన డిపార్ను మరో నాలుగు రోజులలో సిద్ధమవుతుందని తెలిపారు. అదేవిధంగా చెబుతున్న అభివృద్ధి పనులపై సమీక్షలు నిర్వహించారు. జైన దేవాలయ అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ శివరామిరెడ్డి, ఆర్డీవో అమరేందర్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## కారు వెళ్లింది సర్వీసింగ్‌కే.. షెడ్డుకు కాదు..

(మొదటి పేజీ తరువాయి)..

కాంగ్రెస్ దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కార్యకర్తలు కష్టపడి పని చేయడం ద్వారా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లను కైవసం చేసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పార్లమెంటు సన్నాహక సమావేశాల్లో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మల్కాజ్ గిరి ఎంపీ స్థానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ 200 యూనిట్లలోపు కరెంటు వాడే వారు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలోనే సూచించారని తెలిపారు. వారి మాటలనే తాను గుర్తు చేశానని వివరించారు. దానిపై డిప్యూటీ సీఎం భట్టి స్పందిస్తూ, విధ్వంసకర మనస్థత్వమంటూ వ్యాఖ్యానించటం శోచనీయమన్నారు. నిజాలు మాట్లాడితే విధ్వంసకర మనస్థత్వమా అంటూ ప్రశ్నించారు. ఇప్పుడు కూడా తాను అదే మాటకు కట్టుబడి ఉన్నాననీ, జనవరి కరెంటు బిల్లులన్ని కాంగ్రెస్ అధినేత సోనియాకే పంపాలని ప్రజలకు సూచించారు. ఈ విషయంలో పార్టీ ఎమ్మెల్యేలు ప్రజలను సమాయాత్తం చేయాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నదనీ, దాన్ని ప్రజాకోర్టులోనే ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ రెండు కలిసి తెలంగాణ గొంతుకైన బీఆర్ఎస్‌ను ఖతం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ బండి సంజరు వ్యాఖ్యలు చూసినా, ఆంధ్రజ్యోతి ఎమ్‌డీ రాధాకృష్ణ కొత్తపలుకు చూసినా ఇదే విషయం అర్థమవుతోందన్నారు.